रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु ८.०० पैसे
[Price Rs. 8.00 Paise.
మూల్యము : రూ. 8.00 పైసలు

भारत का राजपत्र
The Gazette of India
భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | सोमवार | ८ अप्रैल, २०१३/१४ | फाल्गुन | खंण्ड २२ |
| **No.1** | **New Delhi** | **Monday** | **8 April, 2013/14** | **Phalgun** | **Vol. 22** |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 8 ఏప్రిల్, 2013/14 | ఫాల్గుణ | సంపుటము 22 |


MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 04th February, 2013/Magha, 1934 Nandana.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Transplantation of Human Organs Act, 1994 (Act No.42 of 1994), (2) The Airports Authority of India Act, 1994 (Act No.55 of 1994), (3)The Airports Economic Regulatory Authority of India Act, 2008 (Act No. 27 of 2008) and (4) The Gram Nyayalayas Act, 2008 (Act No. 4 of 2009) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

F-1

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) మానవ అవయవముల మరియు కణజాలముల మార్పిడి చట్టము, 1994 (1994లోని 42వ చట్టము), (2) భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1994 (1994లోని 55వ చట్టము), (3) భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 (2008లోని 27వ చట్టము) మరియు (4) గ్రామ న్యాయాలయముల చట్టము, 2008 (2009లోని 4వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1994

(1994లోని 55వ చట్టము)

[12 సెప్టెంబరు, 1994]

భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ సంఘటనకు మరియు విమానాశ్రయముల స్థాపన మరియు వాటి స్థాపనలో సహాయము చేయుటకు విమాన రవాణా సర్వీసులను నిర్వహిస్తున్న లేదా నిర్వహించాలని ఉద్దేశించిన సివిల్ ఎన్‌క్లేవుల సమర్ధ పరిపాలన మరియు సమగ్ర నిర్వహణ కొరకు అట్లు సంఘటితము చేయబడిన భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థకు భారతీయ అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థను మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క యాజమాన్య సంస్థలను మరియు అన్ని వైమానిక కమ్యూనికేషన్స్ స్టేషన్లను అంతరణ చేసి నిహితపరచుటకు మరియు అందుకు సంబంధించిన లేక దానికి ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.

భారత గణ రాజ్యము నలుబది అయిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము - 1
## ప్రారంభిక

సంగ్రహనామము, ప్రారంభము మరియు వర్తింపు.

1.(1) ఈ చట్టమును భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1994 అని పేర్కొనవచ్చును.

(2) ఇది కేంద్ర ప్రభుత్వము అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన *అమలులోనికి వచ్చును.

(3) ఈ చట్టము,-

(ఎ) సంఘము యొక్క ఏదేని సాయుధ బలగములకు చెందిన లేదా వాటి నియంత్రణకు లోబడి ఉన్న విమానాశ్రయములు మరియు విమాన క్షేత్రాలు కాకుండా విమాన రవాణా సేవలు నిర్వహిస్తున్న లేదా నిర్వహించుటకు ఉద్దేశించిన అన్ని విమానాశ్రయములకు;

(ఎఎ) 37వ పరిచ్ఛేదము క్రింద వారికి ఆదేశములిచ్చుటకు V-ఏ అధ్యాయము ప్రయోజనముల నిమిత్తము, విమానయాన రాకపోకల సేవలను సమకూర్చుటకు సంబంధించినంత వరకు అన్ని ప్రైవేటు విమానాశ్రయములకు;

---

*1-4-1995; ఎస్.ఓ.285 (ఈ) తేదీ 30-3-1995 అధిసూచన ద్వారా

(బి) అన్ని సివిలు ఎన్‌క్లేవులకు;

(సి) అన్ని వైమానిక కమ్యూనికేషన్ స్టేషన్లు; మరియు

(డి) విమాన రవాణా సర్వీసులుకు సంబంధించిన అన్ని శిక్షణా కేంద్రాలు, సంస్థలు మరియు వర్క్ షాపులకు

వర్తించును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భమును బట్టి అర్థము వేరు విధముగా ఉన్ననే తప్ప,-

(ఎ) "వైమానిక కమ్యూనికేషను స్టేషన్" అనగా వైమానిక ఆచరణ సేవ, వైమానిక నియత సేవ, వైమానిక మొబైల్ సేవ మరియు వైమానిక రేడియో కమ్యూనికేషన్ సేవతో సహా వైమానిక కమ్యూనికేషన్ సేవలు అందిస్తున్న స్టేషను అని అర్థము;

(బి) "విమానాశ్రయము" అనగా సాధారణముగా రన్‌వేలతోపాటు ఉండి, విమానములు దిగుటకు మరియు పైకెగురుటకైన మరియు విమాన వాహక నిర్వహణ, ప్రయాణీకుల సౌకర్యములు కలిగిన ప్రాంతము అని అర్థము మరియు ఇందులో విమాన చట్టము, 1934 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (2)లో నిర్వచించబడిన విమానాశ్రయము చేరియుండును;

1934లో 22వది

(సి) "విమాన ప్రదేశము (ఎయిర్ స్ట్రిప్పు)" అనగా చిన్న ప్రదేశము నుండి బయలుదేరు మరియు దిగు స్వభావములు గలిగిన విమానములు దిగుటకు మరియు పైకి ఎగురుటకు ఉపయోగింపబడుచున్న లేక ఉపయోగించబడుటకు ఉద్దేశించు ప్రాంతము అని అర్థము మరియు ఈ పదపరిధియందు దానిపైగల లేక దానికి ఆనుకొని యున్న అన్ని భవనములు మరియు కట్టడములు చేరియుండును;

(డి) "విమాన రాకపోకల సేవలు" అను పదములో విమాన ప్రయాణ సమాచార సేవలు, హెచ్చరిక సేవలు, విమాన రాకపోకల సలహా సేవలు, విమాన రాకపోకల నియంత్రణ సేవలు, ప్రాంత నియంత్రణ సేవలు, అప్రోచ్ నియంత్రణ సేవలు; మరియు విమానాశ్రయ నియంత్రణ సేవలు చేరియుండును.

(ఇ) "విమాన రవాణా సర్వీసు" అనగా వ్యక్తులను, మెయిల్ లను లేదా ప్రాణమున్నవైనను లేక ప్రాణములేనివైనను ఏవైనా ఇతర వస్తువులను ఏదేని రకపు ప్రతిఫలముపై విమానముల ద్వారా రవాణా చేయు ఏదేని సర్వీసు అని అర్థము. అట్టి సేవ ఒక విమాన ప్రయాణమునకు సంబంధించిన దైనను లేదా వరుస విమాన ప్రయాణములకు సంబంధించినదైనను ఉండవచ్చును;

(ఎఫ్) "నియత దినము" అనగా కేంద్ర ప్రభుత్వము 3వ పరిచ్ఛేదపు ప్రయోజనముల కొరకు అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ అని అర్థము;

(జి) "ప్రాధికార సంస్థ" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేయబడిన భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ అని అర్థము;

(హెచ్) "ఛైర్-పర్సన్" అనగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (ఎ) క్రింద నియమించబడిన ప్రాధికార సంస్థ యొక్క ఛైర్-పర్సన్ అని అర్థము;

(ఐ) "సివిల్ ఎన్‌క్లేవ్" అనగా సంఘము యొక్క ఏదేని సాయుధ బలగము యొక్క విమానాశ్రయములో ఆ విమానాశ్రయము నుండి ఏవైనా విమాన రవాణా సర్వీసులను వినియోగించుకొను వ్యక్తులచే ఉపయోగించబడు నిమిత్తము లేదా అట్టి సర్వీసు ద్వారా ఏదేని సంచులను లేదా రవాణా సరుకులను నిర్వహించు ప్రయోజనముల నిమిత్తము కేటాయించబడిన ఏదైనా స్థలము ఉంటే అట్టి ఏదేని స్థలము అని అర్థము మరియు ఇందులో అట్టి స్థలముపై ఉన్న భవనము మరియు కట్టడముతో కూడిన భూమి కూడ చేరియుండును;

(జె) "హెలిపోర్టు" అనగా హెలికాప్టర్లు దిగుటకు మరియు బయలుదేరుటకు ఉపయోగించబడుచున్న లేక ఉపయోగించబడుటకు ఉద్దేశించు భూమి సమతల ప్రాంతము గాని లేదా కట్టడముపై గల ఎత్తయిన ప్రాంతముగాని అని అర్థము మరియు ఈ పదపరిధి యందు హెలీకాప్టర్ల నిలుపు ప్రాంతము మరియు దానిపై గల లేక దానికి ఆనుకొనియున్న అన్ని భవనములు మరియు కట్టడములు చేరియుండును;

(కె) "అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ" అనగా అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1971 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేసిన భారతీయ అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ అని అర్థము;

1971లోని43వది.

(ఎల్) "సభ్యుడు" అనగా ప్రాధికార సంస్థ యొక్క సభ్యుడు అని అర్థము మరియు ఈ పదపరిధియందు ఛైర్-పర్సన్ చేరియుండును, అయితే 4, 5, 6 మరియు 7వ పరిచ్ఛేదముల నిమిత్తము, 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (బి)లో పేర్కొనిన పదవీ రీత్యా సభ్యుడు చేరివుండడు;

(ఎమ్) "జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ" అనగా జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1985 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితము చేసిన జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ అని అర్థము;

1985లోని 64వది.

(ఎన్) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఎన్ఎన్) "ప్రయివేటు విమానాశ్రయము" అనగా,-

(i) ఎవరైనా వ్యక్తి లేదా ఏజెన్సీ ప్రాధికార సంస్థ లేదా ఏదైనా రాజ్య ప్రభుత్వము కానట్టి లేక;

(ii) ఎవరైనా వ్యక్తి లేదా ఏజెన్సీ ఉమ్మడిగా ప్రాధికార సంస్థతో లేదా ఏదేని రాజ్య ప్రభుత్వముతో లేదా రెండింటితో కలసి ఎవరేని అట్టి వ్యక్తి లేదా సందర్భానుసారము ఏజెన్సీ యొక్క వాటా ఆ ప్రయివేటు విమానాశ్రయపు ఆస్తులలో 50% కంటే ఎక్కువగా ఉన్నపుడు

యాజమాన్యము కలిగిన, అభివృద్ధి చేసిన లేక నిర్వహిస్తున్న విమానాశ్రయము అని అర్థము.

(ఓ) "వినియమములు" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన వినియమములు అని అర్థము.

## అధ్యాయము - II

## భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ

ప్రాధికార సంస్థను సంఘటితము చేయుట మరియు దానిని నిగమితమొనర్చుట.

3.(1) కేంద్ర ప్రభుత్వము అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ అని పిలువబడు ప్రాధికార సంస్థను నియత దినము నుండి సంఘటితము చేయవలెను.

(2) ప్రాధికార సంస్థ సదరు నామముతో శాశ్వత ఉత్తరాధికారమును మరియు సామాన్య ముద్రను కలిగి నిగమిత నికాయముగా నుండును. ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి చర, స్థిరాస్తులను రెండింటిని ఆర్జించుటకు, కలిగియుండుటకు మరియు వ్యయనము చేయుటకు మరియు కాంట్రాక్టు చేయుటకు దానికి అధికారము కలిగియుండి సదరు నామముతో ఇది దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

(3) ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వము నియమించునట్టి ఈ క్రింది వారితో కూడియుండవలెను--

(ఎ) కేంద్ర ప్రభుత్వముచే నియమించబడు ఒక ఛైర్-పర్సన్;

(బి) పౌర విమానయాన డైరెక్టరు జనరలు, లేదా కేంద్ర ప్రభుత్వము నియమించునట్టి పౌర విమానయాన డిప్యూటీ డైరెక్టర్ జనరలు హోదాకు తక్కువ కానట్టి హోదా కలిగిన అధికారి, పదవిరీత్యా;

(సి) కేంద్ర ప్రభుత్వము నియమించునట్టి ఎనిమిదికి తక్కువ కాకుండా పద్నాలుగు మందికి మించనట్టి సభ్యులు.

F-9

(4) ఛైర్-పర్సన్ పూర్తికాలిక సభ్యుడిగా ఉండవలెను మరియు ఇతర సభ్యులు ఉప-పరిచ్ఛేదము (3) యొక్క ఖండము (సి)లో నిర్దేశించబడిన, పూర్తికాలిక లేక పార్ట్ టైము సభ్యులుగా కేంద్ర ప్రభుత్వము సబబని తలచునట్లుగా నియమించబడవచ్చును.

(5) ఛైర్-పర్సన్‌ను ఉప-పరిచ్ఛేదము (3) యొక్క ఖండము (సి)లో పేర్కొనబడిన సభ్యులు వైమానిక రవాణా లేదా ఏవైనా ఇతర రవాణా సర్వీసులు, పరిశ్రమ, వాణిజ్యము లేక ఆర్థిక విషయములు లేదా పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానము, అనుభవము కలిగిన వ్యక్తులలో నుండి మరియు కార్మికుల మరియు వినియోగదారుల వ్యవస్థలకు ప్రాతినిధ్యము వహించగల వ్యక్తులలో నుండి ఎంపిక చేయబడవలెను.

సభ్యుని పదవికి నిరర్హత.

4. ఒక వ్యక్తి,--

(ఎ) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో నీతిబాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపన చేయబడి కారావాస దండనోత్తరువు చేయబడినచో; లేక

(బి) అనున్ముక్త దివాలాదారుగా ఉన్నచో; లేక

(సి) అస్వస్థచిత్తుడుగా ఉన్నచో మరియు అట్లని సమర్థ న్యాయస్థానముచే ప్రఖ్యానించబడినచో; లేక

(డి) ప్రభుత్వము యొక్క లేక ప్రభుత్వమునకు చెందిన లేక నియంత్రణ కలిగిన కార్పొరేషను సర్వీసు నుండి తొలగించబడినచో లేక బర్తరఫు చేయబడినచో; లేక

(ఇ) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో ప్రాధికార సంస్థలలో అట్టి ఆర్థిక లేక ఇతర హితము కలిగియున్నాడని, సభ్యునిగా తన కృత్యములను నిర్వర్తించుటకు భంగకరము కాగలుగుచో,

సభ్యునిగా నియమించబడుటకు నిరర్హుడుగా భావించబడవలెను.

సభ్యుల పదవీ కాలము మరియు సేవా షరతులు.

5.(1) 6వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, -

(i) (పదవి రీత్యా సభ్యుడు కానట్టి) ప్రతి పూర్తికాలపు సభ్యుడు తాను పదవిని చేపట్టిన తేదీ నుండి అయిదు సంవత్సరముల కాలముపాటు లేదా అతనికి అరవై సంవత్సరాల వయస్సు వచ్చునంత వరకు వీటిలో ఏది ముందగునో అంత వరకు పదవి యందుండవలెను మరియు

(ii) (పదవి రీత్యా సభ్యుడు కానట్టి) ప్రతి పార్ట్ టైమ్ సభ్యుడు తాను పదవిని చేపట్టిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలముపాటు పదవియందుండ వలెను.

అయితే, కేంద్ర ప్రభుత్వము,--

(ఎ) ప్రభుత్వ ఉద్యోగికానట్టి ఎవరేని పూర్తికాలిక సభ్యుడి నియామకమును మూడు మాసములకు తక్కువ కాకుండ నోటీసు ఇచ్చిన మీదట లేక దానికి బదులుగా మూడు మాసముల కాలావధికి జీతము మరియు భత్యములు ఏవైన ఉన్నచో, వాటికి సమానమైన మొత్తమును చెల్లించిన మీదట పరిసమాప్తము చేయవచ్చును;

(బి) ప్రభుత్వ ఉద్యోగి కానట్టి ఎవరేని పార్ట్ టైమ్ సభ్యుడి నియామకమును విహిత పరచబడునట్టి కాలావధికి నోటీసు ఈయబడిన మీదట పరిసమాప్తము చేయవచ్చును; మరియు

(సి) ప్రభుత్వ ఉద్యోగి అయిన ఎవరేని సభ్యుడి నియామకమును ఎప్పుడైనను పరిసమాప్తము చేయవచ్చును.

(2) సభ్యుల ఇతర సేవా షరతులు విహితపరచబడునట్టివిగా ఉండవలెను.

(3) ఎవరేని సభ్యుడు విహితపరచబడునట్టి కాలావధికి కేంద్ర ప్రభుత్వమునకు వ్రాతమూలకమైన నోటీసు ఇచ్చుట ద్వారా తన పదవికి రాజీనామా చేయవచ్చును. మరియు ఆ ప్రభుత్వము అట్టి రాజీనామాను అధికారిక రాజపత్రములో అధిసూచించిన పిమ్మట అట్టి సభ్యుడు తన పదవిని ఖాళీచేసినట్లు భావించవలెను.

సభ్యుని పదవిఖాళీఅగుట.

6. కేంద్ర ప్రభుత్వము ఈ క్రింది కారణములపై ఒక సభ్యున్ని తొలగించవచ్చును.

(ఎ) 4వ పరిచ్ఛేదములో పేర్కొనిన ఏదేని నిరర్హతలకు లోనైనచో:

అయితే, ఏ సభ్యుడినైనను ఆ పరిచ్ఛేదపు ఖండము (ఇ)లో పేర్కొనిన నిరర్హతకు లోనైనాడను ఆధారముపై ఆ విషయములో ఆకర్ణింపబడుటకు యుక్తమైన అవకాశము అతనికి ఇచ్చిననే తప్ప తొలగించరాదు; లేక

(బి) పనిచేయుటకు నిరాకరించినచో లేక పనిచేయుటకు అసమర్థుడైనచో; లేక

(సి) ప్రాధికార సంస్థ నుండి గైరుహాజరీ అనుమతిని పొందకుండా ప్రాధికార సంస్థ యొక్క మూడు వరుస సమావేశములకు గైరుహాజరైనచో; లేక

(డి) అతను పదవిలో కొనసాగుట ప్రజాహితమునకు హానికరమగునట్లుగా తన హోదాను దుర్వినియోగము చేసెనని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినచో:

అయితే ఏ సభ్యుడినైనను ఈ విషయములో ఆకర్ణింపబడుటకు యుక్తమైన అవకాశమును అతనికి ఇచ్చిననే తప్ప, ఈ ఖండము క్రింద తొలగించరాదు.

పునర్నియామకమునకు సభ్యుని పాత్రత.

7. సభ్యునిగా విరమించబడిన ఎవరేని వ్యక్తి 4వ పరిచ్ఛేదము క్రింద నిరర్హుడైననే తప్ప, అట్లు పునర్నియామకమునకు పాత్రత కలిగియుండును.

సమావేశములు.

8.(1) వినియమముల ద్వారా నిబంధించునట్టి సమయములలోను మరియు అట్టి స్థలములలోను ప్రాధికార సంస్థ సమావేశము కావలెను మరియు దాని సమావేశములందు (అట్టి సమావేశములు కోరముతో సహా) జరుపు కార్యకలాప నిర్వహణను గురించి ఆ వినియమములలో నిబంధించునట్టి ప్రక్రియా నియమావళిని పాటించవలెను.

(2) ఛైర్-పర్సన్ ఏ కారణము వలననైనను ఏదేని సమావేశమునకు అతడు హాజరుకాలేక పోయినచో, సమావేశమునందు హాజరైన సభ్యులు ఎంపిక చేసుకొన్న ఎవరేని ఇతర సభ్యుడు, సమావేశమునకు అధ్యక్షత వహించవలెను.

(3) ప్రాధికార సంస్థ యొక్క ఏదేని సమావేశములో దాని సమక్షమునకు వచ్చు అన్ని ప్రశ్నలు, అందు హాజరై ఓటు చేయు సభ్యుల మెజారిటీ ఓట్ల ద్వారా నిర్ణయించబడవలెను మరియు ఓట్లు సమానముగా వచ్చిన సందర్భములో ఛైర్-పర్సన్ లేక అతను లేనపుడు అధ్యక్షత వహించు వ్యక్తి రెండవ లేక నిర్ణాయక ఓటును కలిగివుండి, వినియోగించవలెను.

ప్రాధికార సంస్థలో ఖాళీలు మొదలగు వాటి వలన ాని యొక్క చర్యలు ాసన మాన్యతను ోల్పోవకుండుట.

9. ప్రాధికార సంస్థ చేసిన ఏ కార్యమైనను, లేక తీసుకొనిన ఏ చర్యయైనను

(ఎ) ఆ ప్రాధికార సంస్థ సంఘటనలో ఏదేని ఖాళీ లేక ఏదేని లోపము ఉన్నదను లేక

(బి) ఆ ప్రాధికార సంస్థలో పనిచేయుచున్న వ్యక్తి నియామకములో ఏదేని లోపము ఉన్నదను; లేక

(సి) కేసు యొక్క గుణాగుణములపై ప్రభావితము కానట్టి రీతిలో ప్రాధికార సంస్థ కార్యకలాపములలో ఏదేని క్రమరాహిత్యము ఉన్నదను

కారణము మాత్రముననే శాసన మాన్యత కోల్పోవరాదు.

ాధికార సంస్థ యొక్క ధికారులు మరియు తర ఉద్యోగుల ియామకము.

10.(1) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ తన కృత్యములను సమర్థవంతముగా నిర్వర్తించుటకు వీలు కలిగించు నిమిత్తము, 18వ పరిచ్ఛేదము క్రింది నిబంధనలు మరియు ఈ విషయమై చేసిన నియమములకు లోబడి (డిప్యుటేషనుపై గాని లేక ఇతర విధముగా గాని) తాము అవసరమని భావించునంత మంది అధికారులను మరియు ఇతర ఉద్యోగులను నియమించవచ్చును:

అయితే, కేంద్ర ప్రభుత్వ ఆమోదమునకు లోబడి అట్టి తరగతి అధికారుల నియామకము ఛైర్-పర్సనుతో సంప్రదించిన మీదట అట్టి నియమములలో నిర్దిష్టపరచబడినట్లు ఉండవలెను.

(2) 18వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, ప్రాధికార సంస్థచే నియమించబడిన ప్రతి అధికారి లేక ఇతర ఉద్యోగి వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి సేవా షరతులకు లోబడియుండి అట్టి ప్రతిఫలమునకు హక్కు కలిగివుండవలెను.

ప్రాధికార సంస్థ కార్యకలాప ముల సూత్రములను అనుసరించి పని చేయుట.

11. ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటలో సాధ్యమైనంత వరకు కార్యకలాపముల సూత్రములను అనుసరించి పనిచేయవలెను.

## అధ్యాయము - III
## ప్రాధికార సంస్థ యొక్క కృత్యములు

ప్రాధికార సంస్థ యొక్క కృత్యములు.

12.(1) ఈ విషయములో కేంద్ర ప్రభుత్వము చేసిన నియమములు ఏవైనా ఉన్నచో వాటికి లోబడి, విమానాశ్రయములను, సివిల్ ఎన్‌క్లేవులను మరియు వైమానిక కమ్యూనికేషన్ కేంద్రాలను సమర్థవంతముగా నిర్వహించుటను ప్రాధికార సంస్థ యొక్క కృత్యములై ఉండవలెను.

(2) ఏదేని విమానాశ్రయము మరియు సివిల్ ఎన్‌క్లేవుల వద్ద వైమానిక రాకపోకల సర్వీసు మరియు విమాన రవాణా సర్వీసులను సమకూర్చుట ప్రాధికార సంస్థ యొక్క కర్తవ్యమై ఉండవలెను.

(3) ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)లలో గల నిబంధనల యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండా, ప్రాధికార సంస్థ-

(ఎ) విమానాశ్రయముల మరియు సివిలు ఎన్‌క్లేవుల వద్ద రన్‌వేలను, టాక్సీవేలను, అప్రాన్లను, టెర్మినలు మరియు ఆనుషంగిక భవనములను ప్లానుచేయుట, అభివృద్ధి చేయుట, నిర్మించుట మరియు నిర్వహించుట;

(ఎఎ) విమానాశ్రయమును స్థాపించుట లేక కేంద్ర ప్రభుత్వము ఈ విషయము నిమిత్తము అవసరమని భావించునట్టి సాంకేతిక, ఆర్థిక లేదా ఇతర సహాయము లను అందజేయుట ద్వారా ప్రయివేటు విమానాశ్రయములను స్థాపించుటలో సహాయపడుట;

(బి) సురక్షిత నౌపరివహనమునకు మరియు విమానయాన కార్యకలాపముల నిర్వహణకు అవసరమని భావించునట్టి విమానాశ్రయములలోను మరియు అట్టి స్థలములలోను మార్గనిర్దేశక సాధనములను, కమ్యూనికేషన్ సాధనము లను, దారి దీపములను మరియు భూతల సహాయక సాధనములను ప్లాను చేయుట, సేకరించుట, స్థాపించుట మరియు నిర్వహించుట;

(సి) ఇతర ఏజెన్సీల సమన్వయంతో విమాన భద్రతా సర్వీసులను మరియు అన్వేషణ మరియు అపాయము నుండి రక్షించు సౌకర్యములను సమకూర్చుట;

(డి) ఈ చట్టపు ప్రయోజనమునకు సంబంధించినట్టి ఏదేని విషయములో అధికారుల మరియు ఉద్యోగులకు శిక్షణ కొరకు పాఠశాలలను, లేదా సంస్థలను లేక కేంద్రాలను, స్థాపించుట;

(ఇ) దానియొక్క ఉద్యోగులకు నివాస భవనములను నిర్మించుట;

(ఎఫ్) విమానాశ్రయముల వద్ద లేక వాటి సమీపమున, హోటళ్లను, రెస్టారెంట్లను మరియు విశ్రాంతి గదులను నెలకొల్పి మరియు నిర్వహించుట;

(జి) విమానాశ్రాయముల వద్ద, సరుకుల నిల్వ లేక ప్రాసెసింగు కొరకు గిడ్డంగులను మరియు కార్గో కాంప్లెక్సులను స్థాపించుట;

(హెచ్) విమానాశ్రయముల వద్ద మరియు సివిలు ఎన్‌క్లేవుల వద్ద ప్రయాణీకులకు మరియు ఇతర వ్యక్తుల ఉపయోగార్ధము తపాలా, ద్రవ్యమార్పిడము, భీమా మరియు టెలీఫోను సౌకర్యములను సమకూర్చుట;

(ఐ) విమానాశ్రయముల మరియు సివిలు ఎన్‌క్లేవుల వద్ద పహారా మరియు నిఘా నిమిత్తము సముచిత ఏర్పాట్లను చేయుట;

(జె) భారత ప్రభుత్వ భద్రత మరియు ప్రోటోకాల్ విధులను తగినట్లుగా గమనించి విమానాశ్రయముల మరియు సివిలు ఎన్‌క్లేవుల వద్ద వాహనములను నడుపుటను ప్రయాణీకుల మరియు సందర్శకుల ప్రవేశ నిర్గమనములను క్రమబద్ధము చేయుట మరియు నియంత్రించుట;

(కె) సలహా సంప్రదింపులు, నిర్మాణము లేదా నిర్వహణ సర్వీసులను అభివృద్ధి పరచి సమకూర్చుట మరియు విమానాశ్రయములు, విమాన మార్గనిర్దేశన సేవలు, భూతల సహాయక సాధనములు మరియు భద్రతా సర్వీసులు లేదా అక్కడి ఏవేని ఇతర సదుపాయ కల్పనకు సంబంధించి భారతదేశము లోను మరియు విదేశములలోను కార్యకలాపములను చేపట్టుట;

(ఎల్) హెలిపోర్టులను మరియి ఎయిర్ స్ట్రిప్పులను స్థాపించి నిర్వహించుట;

(ఎమ్) ప్రాధికార సంస్థ యొక్క అభిప్రాయములో విమానముల ద్వారా ప్రయాణీకులకు అవసరమగు రవాణా సౌకర్యములను సమకూర్చుట;

1956లో 1వది (ఎన్) కంపెనీల చట్టము, 1956 క్రింద లేక కంపెనీలకు సంబంధించిన ఏదేని ఇతర శాసనము క్రింద ఈ చట్టము ద్వారా ప్రాధికార సంస్థపై విధించబడిన కృత్యములను మరింత సమర్ధవంతముగా నిర్వర్తించుటకు ఒకటి లేక అంతకంటే ఎక్కువ కంపెనీలను ఏర్పాటుచేయుట;

(ఓ) ఈ చట్టము ద్వారా ప్రాధికార సంస్థకు ఒసగబడిన ఏదేని అధికారమును వినియోగించుటకు లేదా విధించబడిన ఏదేని కృత్యమును నిర్వర్తించుటకు అవసరము లేక అనుకూలము లేక ఆనుషంగికమగునట్టి అన్ని చర్యలను తీసుకొనుట;

(పి) భారత గగనతలము నుండి మరియు దానిపై విమానములు సురక్షితము గాను మరింత సమర్ధవంతంగాను నడుచునట్లు చేయుటకు కేంద్ర ప్రభుత్వము అవసరము లేదా వాంఛనీయమని భావించునట్టి ఏవైనా ఇతర కృత్యములను నిర్వహించుట;

(క్యూ) శిక్షణ సంస్థలను మరియు వర్క్ షాపులను స్థాపించుట;

(ఆర్) ప్రాధికార సంస్థకు అప్పగించబడిన ఏదేని కృత్యమును నిర్వ ర్తించుట కొరకు రవాణా సరుకుల నిర్వహణ మరియు ఉమ్మడి వ్యాపారమును ఏర్పాటు చేయుటతోసహా ప్రాధికార సంస్థ యొక్క వాణిజ్యపరమైన హితముల కనుగుణంగా విమానాశ్రయములు మరియు సివిలు ఎన్‌క్లేవులలో ఏదేని ఇతర కార్యకలాప ములను చేపట్టుట,

చేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద తన కృత్యములను నిర్వ ర్తించుటలో ప్రాధికారసంస్థ, విమాన రవాణా సర్వీసు అభివృద్ధికి మరియు అట్టి సర్వీసు యొక్క సామర్థ్యము, పొదుపు మరియు భద్రతల విషయములో తగు శ్రద్ధ వహించవలెను.

(5) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు,--

(ఎ) తత్సమయమున అమలులోనున్న ఏదేని శాసనము యొక్క ప్రాధికారము ద్వారా ఉపేక్షించుటకు ప్రాధికారమిచ్చినదిగా; లేక

(బి) ప్రాధికార సంస్థ లేక దాని అధికారులు లేక ఇతర ఉద్యోగులు ఇతర విధముగా బాధ్యతవహించని కర్తవ్యము లేక దాయిత్వమునకు సంబంధించి ఏదేని ప్రొసీడింగును ప్రారంభించుటకు ఎవరేని వ్యక్తికి ప్రాధికారమిచ్చిన దిగా;

అన్వయించబడరాదు.

ప్రాధికారము సంస్థచే లీజుకీయబడుట.

12ఏ.(1) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికినీ, ప్రాధికార సంస్థ ప్రజా హితమును లేదా విమానాశ్రయముల నిర్వహణ మరింత సమర్ధవంతముగా నిర్వహించాలన్న హితము దృష్ట్యా ప్రాధికార సంస్థ తాను సబబని భావించునట్లుగా 12వ పరిచ్ఛేదము క్రింద తన కృత్యములలో కొన్నింటిని నిర్వహించు నిమిత్తము విమానాశ్రయ ప్రాంగణములను (దానిపై ఉన్న లేదా దానికి ఆనుకొని ఉన్న భవనములు కట్టడములతోపాటు) లీజుకీయవచ్చును:

అయితే, అట్టి లీజు విమాన రాకపోకల సర్వీసులు లేదా విమానాశ్రయములు మరియు సివిలు ఎన్‌క్లేవులలో పహారా మరియు నిఘా వుంచుటకు సంబంధించి 12వ పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థకు గల కృత్యములను భంగపరచరాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద లీజు ఏదిగాని కేంద్ర ప్రభుత్వము పూర్వామోదము లేకుండా చేసుకొనరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేసుకొనబడిన లీజును అనుసరించి లీజుదారుచే చెల్లించబడదగిన ఏదేని మొత్తము ప్రాధికార సంస్థ యొక్క నిధిలో భాగముగా ఉండవలెను మరియు అట్టి పైకము 24వ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము ప్రాధికార సంస్థ యొక్క రాబడులైనట్లుగా ఆ నిధికి జమ చేయబడవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థ యొక్క ఏదైనా కృత్యములు అప్పగించబడిన లీజుదారు అట్టి లీజును అనుసరించి అట్టి కృత్యములను నిర్వహించుటకు అవసరమైన ప్రాధికార సంస్థ యొక్క అధికారములన్నింటినీ కలిగి ఉండవలెను.

## అధ్యాయము - IV
## ఆస్తి మరియు కాంట్రాక్టు

అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికారము మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధికారమునకు చెందిన సంస్థలను ఈ ప్రాధికార సంస్థ యందు నిహితము చేయుట.

13.(1) నియత దినమున మరియు అప్పటి నుండి అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికారము మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధికారమునకు చెందిన సంస్థలు, 3వ పరిచ్ఛేదము క్రింద సంఘటితమైన ఈ ప్రాధికార సంస్థకు అంతరణ కాబడి అందులో నిహితము కాబడవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఈ ప్రాధికార సంస్థకు అంతరణ కాబడి మరియు అందులో నిహితమైన అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికారము లేదా జాతీయ విమానాశ్రయముల ప్రాధికారమునకు చెందిన సంస్థలలో ఎలాంటి స్వభావము కలగినదైనను మరియు అవి ఎక్కడ ఉన్నప్పటికిని చర మరియు స్థిర, వాస్తవ లేక వ్యక్తిగత, భౌతిక లేక అభౌతిక, అస్తిత్వ లేక ఆగంతుకమైన అన్ని సంపత్తులు, హక్కులు, అధికారములు, ప్రాధికారములు మరియు విశేష హక్కులు మరియు అన్ని ఆస్తులు చేరి ఉన్నట్లు భావించ బడవలెను మరియు అట్టి నియమిత దినమునకు అవ్యవహిత పూర్వము వాటి సంస్థలకు సంబంధించి అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికారము లేదా సందర్భానుసారము జాతీయ విమానాశ్రయముల ప్రాధికారము భారతదేశమునకు లోపల మరియు వెలుపల స్వామిత్వము, స్వాధీనము లేక అధికారముల క్రింద ఉన్న భూములు, భవనములు, యంత్రములు, సాధనములు, పనులు, వర్క్ షాపులు, నగదు నిల్వలు, పెట్టుబడులు, రిజర్వు, రిజర్వు నిధులు, మూల ధనములు, కౌళ్లు, లీజులు మరియు ఖాతా దాఖలా అప్పులు అట్టి ఆస్తి వలన ఏర్పడు అన్ని ఇతర హక్కులు మరియు హితములు మరియు వాటికి సంబంధించిన అన్ని లెక్క పుస్తకములు మరియు దస్తావేజులన్నియు చేరును మరియు అట్టి సంస్థలకు సంబంధించి అంతర్జాతీయ విమాశ్రయముల ప్రాధికారము లేదా సందర్భానుసారము జాతీయ విమానాశ్రయముల ప్రాధికారము వద్ద ఆనాటికి ఉన్న ఏ రకమునకు చెందినవైనను అప్పులు, దాయిత్వములు మరియు బాధ్యతలన్నియు అందులో చేరియున్నట్లు భావించబడవలెను.

ప్రాధికార సంస్థలో సంస్థలను నిహితము చేయుట వలన కలుగు సాధారణ ప్రభావము.

14.(1) నియమిత దినమునకు అవ్యవహిత పూర్వముగా ఉండు, అమలులో ఉన్న మరియు అంతర్జాతీయ విమానాశ్రముల ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారము జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థపై అమలుచేయబడుతున్న అన్ని కాంట్రాక్టులు, కరారులు మరియు కార్యశీలక ఏర్పాట్లు, అవి అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక సందర్భానుసారము జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థకు సంబంధించినంత మేరకు ప్రభావము కలిగి ఉండుట కోల్పోవలెను లేదా అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారము జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థపై అమలుచేయదగి ఉండరాదు. మరియు ఈ చట్టము కారణముగా సంస్థలు ఏ ప్రాధికార సంస్థలో నిహితము చేయబడి ఉన్నయో ఆ ప్రాధికార సంస్థకు అనుకూలముగా పూర్తిగా అమలుయందుండుట మరియు ప్రభావము కలిగిఉండవలెను. అందులో పేర్కొనబడిన లేదా దానిలో కక్షిదారుగా ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారము జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేకుండా ఉండినట్లుగా పూర్తి మరియు సమర్థవంతముగా అమలుపరచదగి ఉండవలెను.

(2) అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ తన క్రింద ఉన్న సంస్థలకు సంబంధించి తనచే లేదా తనపై నియమిత దినమునకు అవ్యవహిత పూర్వముగా పెండింగులో ఉన్న లేదా అమలులో ఉన్న ఏదేని ప్రొసీడింగు, దావా లేదా వ్యాజ్యము ఆ దినము నుండి ఈ చట్టము కారణముగా ఆ సంస్థ ఏ ప్రాధికారములో నిహితము చేయబడిఉన్నదో ఆ ప్రాధికారము చేత మరియు దానిపై ఈ చట్టము ఆమోదించబడకుండా వుంటే అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికారము లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ ద్వారా లేదా దానిపై అమలు జరుపబడి ఉండినట్లుగా కొనసాగవలెను మరియు అమలు జరుపబడవలెను మరియు అవి అంతర్జాతీయ ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారము జాతీయ ప్రాధికార సంస్థచే లేదా దానిపై అమలు జరుపబడదగి ఉండుట కోల్పోవలెను.

ప్రాధికార సంస్థకు లైసెన్సులు మొదలగునవి మంజూరీ చేయబడి ఉన్నట్లుగా భావించబడుట.

15. తత్సమయమున అమలులోనున్నట్టి ఏదేని శాసనము క్రింద అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక సందర్భానుసారముగా జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క వ్యవహారములు మరియు వ్యాపారముతో సంబంధము కలిగిఉన్న అంతర్జాతీయ విమానాశ్రయములకు మంజూరీ చేయబడిన అన్ని లైసెన్సులు, అనుమతులు, కోటాలు మరియు మినహాయింపులు నియత దినము నుండి ఈ చట్టము దృష్ట్యా అట్టి అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక జాతీయ ప్రాధికార సంస్థ యొక్క సంస్థలు ఏ ప్రాధికార సంస్థలో ఉన్నయో ఆ ప్రాధికార సంస్థకు మంజూరు చేసినట్లుగా భావించబడవలెను.

F-111

పన్ను మినహాయింపు లేదా ప్రయోజనము యొక్క అమలు కొనసాగుట.

16.(1) ఏదేని పన్నుకు మినహాయింపును మంజూరు చేసినపుడు లేదా ఆ పన్ను విషయములో ఏదేని నిర్ధారణ జరిగినపుడు ఏదేని విలీనముకాని తరుగుదల లేదా పెట్టుబడి ముదరా లేదా ఏదేని ఇతర ముదరా లేదా నష్టము యొక్క సర్దుబాటు (సెట్ ఆఫ్) లేదా సందర్భానుసారము ఊతరెక్కించడం ద్వారా ఏదేని ప్రయోజనమును ఆదాయపు పన్ను చట్టము,1961 క్రింద అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేదా జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థకు విస్తరించినపుడు లేదా లభ్యపరచినపుడు అట్టి మినహాయింపు పన్ను నిర్ధారణ లేదా ప్రయోజనముకు ఈ చట్ట కారణముగా అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేదా జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క సంస్థలు ఏ ప్రాధికార సంస్థలో విలీనమైనదో ఆ ప్రాధికార సంస్థ విషయములో అమలు యందుండుట కొనసాగవలెను.

1961లో 43వ చట్టము.

(2) అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థచే చేయబడిన ఏదేని చెల్లింపు, ఆదాయపు పన్ను చట్టము, 1961లోని ఏదేని నిబంధన క్రింద మూలము వద్ద పన్ను తగ్గింపు నుండి మినహాయించినపుడు, సదరు చట్టము యొక్క నిబంధనలు అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేదా జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థకు ఆ పన్ను నుండి మినహాయింపును వర్తింపు చేసినట్లుగా ఈ చట్టము దృష్ట్యా అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థల యొక్క అధీనస్థ సంస్థలలో నిహితమై ఉన్నట్టి ప్రాధికార సంస్థ విషయములో కూడ అమలు యందుండుట కొనసాగును.

1961లో 43వ చట్టము.

(3) 13వ పరిచ్ఛేదము ననుసరించి సంస్థల లేదా అందులోని ఏదేని భాగము యొక్క అంతరణ మరియు నిహితము చేయుట మూలధన లాభముల ప్రయోజనముల కొరకు ఆదాయపు పన్ను చట్టము, 1961 అర్థములోపల అంతరణగా అన్వయించరాదు.

1961లో 43వ చట్టము.

గ్యారెంటీ అమలు యందుండుట.

17. ఏదేని ఋణము లేక ఆర్థిక లీజు విషయములో అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థకు లేక జాతీయ విమానాశ్రయ ప్రాధికార సంస్థకు అనుకూలంగా లేక ఈయబడిన ఏదేని పూచీ (గ్యారెంటీ), ఈ చట్టము దృష్ట్యా అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధకార సంస్థల యొక్క అధీనస్థ సంస్థలలో నిహితము చేయబడినట్టి ప్రాధికార సంస్థ విషయములో కూడా అమలు యందుండుట కొనసాగవలెను.

అంతర్జాతీయ విమానాశ్ర యముల ప్రాధికార సంస్థ మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు సంబంధించిన నిబంధనలు.

18.(1)(ఎ) నియమిత దినమునకు అవ్యవహిత పూర్వము అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థలో ఉద్యోగము చేస్తున్న ప్రతి అధికారి లేక ఇతర ఉద్యోగి ఈ చట్టము దృష్ట్యా ఈ ప్రాధికారములో నిహితము చేయబడిన సంస్థకు సంబంధించిన ఉద్యోగములో నియమించబడినంత మేరకు అట్టి అధికారి లేదా ఇతర ఉద్యోగి ఆ నియమిత దినము నుండి ఈ ప్రాధికారము యొక్క అంతర్జాతీయ విమానాశ్రయముల విభాగములోని అధికారి లేక సందర్భానుసారము ఇతర ఉద్యోగిగా అగును.

(బి) నియమిత దినమునకు అవ్యవహిత పూర్వము జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థలో ఉద్యోగము చేస్తున్న ప్రతి అధికారి లేక ఇతర ఉద్యోగి, ఈ చట్టము దృష్ట్యా ఈ ప్రాధికారములో నిహితము చేయబడన సంస్థకు సంబంధించిన ఉద్యోగములో నియమించబడినంత మేరకు అట్టి అధికారి లేదా ఇతర ఉద్యోగి ఆ నియమిత దినము నుండి ఈ ప్రాధికారము యొక్క జాతీయ విమానాశ్రయముల విభాగములోని అధికారి లేక సందర్భాను సారము ఇతర ఉద్యోగిగా అగును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడినట్లుగా ఈ ప్రాధికార సంస్థ యొక్క అధికారి లేక సందర్భానుసారముగా ఇతర ఉద్యోగిగా అయినచో అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేదా జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క ప్రతి అధికారి లేదా ఇతర ఉద్యోగి, ఆయన అప్పటికే కలిగి ఉన్నట్టి అంతర్జాతీయ విమానశ్రయముల ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారము జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క సంస్థ ఈ ప్రాధికారములో నిహితము కాకుండా ఉండినట్లయితే అతడు సదరు అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేదా జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క సంస్థ క్రింద ఉన్న సంస్థలో కలిగిఉండెడి పదవిని లేక సర్వీసును అదే పదవీ కాలము, అవే ప్రతిఫలములను, అవే నిబంధనలు మరియు షరతులు అవే బాధ్యతలతో మరియు సెలవు, పాసేజి, భీమా, పదవీ విరమణ పథకము, భవిష్యనిధి, ఇతర నిధులు, పదవీ విరమణ, పింఛను, గ్రాట్యుటీ మరియు ఇతర ప్రయోజనములకు సంబంధించి అవే హక్కుల మరియు విశేషాధికారములతోను కొనసాగును. మరియు సందర్భానుసారము ఆ ప్రాధికారము యొక్క అధికారిగా లేదా ఇతర ఉద్యోగిగా పనిచేయుటను కొనసాగించవలెను లేదా అట్టి అధికారి లేదా ఉద్యోగి నియమిత దినము నుండి 1 సంవత్సర కాలావధి ముగియు లోపల ఈ ప్రాధికారము యొక్క అధికారిగా లేదా ఇతర ఉద్యోగిగా ఉండుటకు తన అభీష్టము తెలుపనిచో ఈ కాలావధి మరియు కొంత వరకు అట్లు పనిచేయుట కొనసాగించవలెను:

అయితే, అట్లు నియతము చేయబడిన కాలావధిని పొడిగించుట యుక్తమని ప్రాధికార సంస్థ భావించినట్లయితే, దానిని ఒక సంవత్సర గరిష్ఠ కాలావధి వరకు పొడిగించవచ్చును.

(3) అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని ఒక అధికారి లేక ఇతర ఉద్యోగి ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క సంస్థలో నిహితము చేయబడునట్టి ఈ ప్రాధికార సంస్థలో ఉద్యోగము లేక సర్వీసులో ఉండుటకు అభీష్టము తెల్పనట్లయితే అట్టి అధికారి లేక ఇతర ఉద్యోగి సంబంధించిన క్యాడరు పదవికి రాజీనామా చేసినట్లు భావించవలెను.

1947లోని 24వ చట్టము.

(4) పారిశ్రామిక వివాదముల చట్టము, 1947లో లేక తత్సమయమున అమలు-లోనున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ, అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని అధికారి లేక ఇతర ఉద్యోగి, ఈ ప్రాధికార సంస్థకు బదిలీ చేయుట వలన అట్టి అధికారి లేదా ఉద్యోగికి ఈ చట్టము క్రింద లేక తత్సమయములో అమలులోనున్న ఏదేని ఇతర శాసనము క్రింద ఏదేని నష్టపరిహారము పొందుటకు హక్కును కలిగించదు మరియు అట్టి క్లెయిమును ఏదేని న్యాయస్థానము, ట్రిబ్యునలు, లేక ఇతర ప్రాధికార సంస్థ అట్టి క్లెయిమును చేపట్టరాదు.

(5) నియమిత దినమునకు ముందు అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క సర్వీసుల నుండి పదవీ విరమణ చేసి ఏవేని ప్రయోజనములు, హక్కులు లేక విశేషాధికారములను పొందుటకు హక్కు కలిగియున్న అధికారులు మరియు ఇతర ఉద్యోగులు అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ యొక్క సంస్థలు నిహితమైనట్టి ఈ ప్రాధికార సంస్థ నుండి అవే ప్రయోజనములు, హక్కులు లేక విశేషాధికారములను తీసుకొనుటకు హక్కును కలిగియుందురు.

(6) అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ మరియు ఏవేని ఇతర నికాయముల యొక్క అధికారుల లేక ఉద్యోగుల సంక్షేమము కొరకు ఏర్పాటుచేయబడిన భవిష్యనిధి, సాముదాయిక భీమా మరియు పదవీ విరమణ పథకము యొక్క న్యాసములు (ట్రస్టులు), ఇంతకు ముందు అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థలోను లేక జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థలోను నిర్వహించినట్లుగానే తమ కృత్యములను ఈ ప్రాధికార సంస్థలో కూడ నిర్వహించుటను కొనసాగించవలెను మరియు భవిష్యనిధి లేక సాముదాయిక భీమా మరియు పదవీ విరమణ పథకమునకు మంజూరీచేసినట్టి పన్ను మినహాయింపును ఈ ప్రాధికార సంస్థకు వర్తింప చేయుటను కూడ కొనసాగించవలెను.

(7) ఉప-పరిచ్ఛేదము (2)లో పేర్కొనబడినట్లుగా ఒక సంవత్సర కాలావధి లేదా పొడిగించబడిన కాలావధి ముగిసిన తరువాత, అట్టి కాలావధిలోపల ప్రాధికార సంస్థ అధికారులుగా లేక ఉద్యోగులుగా ఉండకుండుటకు అభీష్టము తెలిపిన వారు కానట్టి మరియు ఈ ప్రాధికార సంస్థకు బదలీ అయి నియమించబడిన అందరు అధికారులు మరియు ఇతర ఉద్యోగులు, సదరు ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగుల సేవా షరతుల విషయములో ఈ ప్రాధికార సంస్థచే చేయబడిన నియమములకు మరియు వినియమములకు లోబడి ఉండవలెను.

ప్రాధికార సంస్థ కొరకు నిర్బంధముగా భూమిని ఆర్జించుట. 1894లోని 1వ చట్టము.

19. ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటకు కావలసిన ఏదేని భూమి, అది ప్రజా ప్రయోజనము కొరకు అవసరమైనట్టిదిగా భావించబడవలెను, మరియు అట్టి భూమిని, భూమి అధ్యార్జన చట్టము, 1894లోని నిబంధనల క్రింద లేక తత్సమయమున అమలులోనున్న ఏదేని తత్సమానమైన ఇతర శాసనము క్రింద ప్రాధికార సంస్థ కొరకు ఆర్జించవచ్చును.

ప్రాధికార సంస్థచే కాంట్రాక్టులు.

20. 21వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలకు లోబడి, ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటకు, అవసరమైన ఏదేని కాంట్రాక్టును కుదుర్చుకొనుటకు మరియు నిర్వర్తించుటకు సమర్థత కలిగివుండును.

ప్రాధికార సంస్థ తరఫున కాంట్రాక్టులు నిష్పాదించు పద్ధతి.

21.(1) ప్రాధికార సంస్థ తరఫున ప్రతి కాంట్రాక్టు, ఛైర్-పర్సన్ ద్వారా లేక ప్రాధికార సంస్థ ఈ విషయములో సాధారణముగా గాని లేక ప్రత్యేకముగా గాని ప్రాధికార మొసగినట్టి ఇతర సభ్యుని లేక అట్టి అధికారి ద్వారా చేయబడవలెను, మరియు వినియమములలో నిర్దిష్టపరచునట్టి కాంట్రాక్టులు లేక కాంట్రాక్టుల తరగతి, ప్రాధికార సంస్థ యొక్క సామాన్య ముద్రతో సీలు వేయబడవలెను:

అయితే, కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో ఆయా సమయములందు ఉత్తరువు ద్వారా నిర్ణయించునట్టి విలువ లేక మొత్తమునకు మించినట్టి ఏ కాంట్రాక్టునైనను ప్రాధికార సంస్థ యొక్క పూర్వానుమోదము పొందిననే తప్ప, చేయరాదు:

అంతేకాక స్థిరాస్తి యొక్క అధ్యార్జన లేక విక్రయము ముప్పది సంవత్సరముల కాలావధికి మించిన ఏదేని అట్టి లీజుకు మరియు కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో ఆయా సమయములందు ఉత్తరువు ద్వారా నిర్ణయించునట్టి విలువ లేక మొత్తమునకు మించినట్టి ఏ ఇతర కాంట్రాక్టునైనను కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమోదము పొందిననే తప్ప, చేయరాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు లోబడి ఈ చట్టము క్రింద చేయబడవలసిన ఏదేని కాంట్రాక్టు యొక్క ప్రరూపము మరియు రీతి వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్లుగా ఉండవలెను.

F-12

(3) ఈ చట్టము క్రింది నిబంధనలకు మరియు వినియమములకు అనుగుణముగా లేని ఎట్టి కాంట్రాక్టుకు ప్రాధికార సంస్థ బద్ధమైవుండదు.

## అధ్యాయము - V

## ఆర్థిక విషయాలు, లెక్కలు మరియు ఆడిటు

ఫీజు, అద్దె మొదలైనవి ప్రభారము చేయుటకు ప్రాధికార సంస్థ యొక్క అధికారము.

22. ప్రాధికార సంస్థ,-

(i) కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో,-

(ఎ) ఏదేని విమానాశ్రయము, హెలిపోర్టు లేక విమాన ప్రదేశము (ఎయిర్ స్ట్రిప్పు) వద్ద విమానములు దిగుటకు, నిలుపుటకు లేక విమానము పార్కింగు చేయుటకు లేదా దానికి సంబంధించిన ఏదేని ఇతర సర్వీసు లేదా సదుపాయమును సమకూర్చుటకు;

విశదీకరణ:- ఈ ఉప-ఖండములో "విమానము" అను దానిలో సంఘము యొక్క ఏదేని సాయుధ బలమునకు చెందిన విమానము చేరదు మరియు "విమానయాన కార్యకలాపములు" అను పదములో సదరు బలమునకు చెందిన ఏవేని విమానములను నడుపు కార్యకలాపములు చేరివుండవు;

(బి) ఏదేని విమానాశ్రయము, మరియు ఏదేని వైమానిక కమ్యూనికేషన్ స్టేషను వద్ద విమాన రాకపోకల సేవలు, భూతల రక్షణ సర్వీసులు, వైమానిక కమ్యూనికేషన్లు మరియు మార్గనిర్దేశిక సహాయ సాధనములు మరియు వాతావరణ సమాచార సర్వీసులు సమకూర్చుట కొరకు;

(సి) ఏదేని విమానాశ్రయము, సివిల్ ఎన్‌క్లేవు, హెలిపోర్టు లేక ఎయిర్ స్ట్రిప్పు వద్ద ప్రయాణీకులకు మరియు సందర్శకులకు సౌకర్యములు సమకూర్చినందుకు;

(డి) ఏదేని విమానాశ్రయము, సివిల్ ఎన్‌క్లేవు, హెలిపోర్టు లేక ఎయిర్ స్ట్రిప్పు వద్ద వ్యక్తులచే సమకూర్చబడు ఉపాధి సదుపాయములను మరియు ఈ ప్రాధికార సంస్థచే సమకూర్చబడు ఇతర సేవలను వినియోగించుకొనినందుకు;

ఫీజు లేక అద్దెను ప్రభారము చేయవచ్చును.

(ii) కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు ప్రాధికార సంస్థకు ఇచ్చు అనుదేశములకు అనుగుణముగా, ఏదేని విమానాశ్రయము, హెలిపోర్టు లేదా ఎయిర్ స్ట్రిప్పు వద్ద ఏదేని వర్తకము లేక వ్యాపారము కొనసాగించుట కొరకు ప్రాధికార సంస్థ సమకూర్చిన ఏదేని సౌకర్యమునకు వ్యక్తుల నుండి ఫీజు లేక అద్దెను ప్రభారము చేయవచ్చును.

విమానాయశ్రయముల వద్ద అభివృద్ధి ఫీజులను విధించుటకు ప్రాధికార సంస్థకు అధికారము.

22ఏ. ప్రాధికార సంస్థ,-

(i) ఈ విషయములో కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదము పొందిన తరువాత భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్)లో నిర్దేశింపబడిన ప్రధాన విమానాశ్రయము కానట్టి ఇతర విమానాశ్రయము వద్ద విమానము ఎక్కు ప్రయాణీకుల నుండి విహితపరచబడిన రేటు ప్రకారము అభివృద్ధి ఫీజులను విధించి మరియు వసూలు చేయవచ్చును;

(ii) భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్)లో నిర్దేశింపబడిన ప్రధాన విమానాశ్రయ ముల వద్ద విమానము ఎక్కు ప్రయాణీకుల నుండి, భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 యొక్క 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద నిర్ధారించబడు రేటు ప్రకారము అభివృద్ధి ఫీజులను విధించి మరియు వసూలు చేయవచ్చును, మరియు అట్టి ఫీజులను ప్రాధికార సంస్థకు జమచేయవలెను మరియు ఈ క్రింది ప్రయోజనముల నిమిత్తము విహితపరచిన రీతిలో క్రమబద్ధీకరించి వినియోగించవలెను;

(ఎ) ఫీజు ఏ విమానాశ్రయము వద్ద వసూలు చేయబడినదో ఆ విమానాశ్రయపు అప్ గ్రెడేషను, విస్తరణ మరియు అభివృద్ధికి నిధులను సమకూర్చుటకు లేదా ఖర్చులను భరించుటకు; లేక

(బి) ఖండము (ఎ)లో పేర్కొనబడిన విమానాశ్రయమునకు బదులుగా కొత్త విమానాశ్రయములను స్థాపించుటకు లేదా అభివృద్ధిపరచుటకు; లేక

(సి) ఖండము (ఎ)లో పేర్కొనబడిన విమానాశ్రయమునకు బదులు గా ప్రైవేటు విమానాశ్రయములను స్థాపించుటలోనూ, కలిగియుండుటలోనూ, అభివృద్ధి పరచుటలోనూ, నడుపుటలోనూ లేక నిర్వహించుటలోనూ నిమగ్నమైన కంపెనీలలో ప్రాధికార సంస్థ చెల్లించు వాటాలకు సంబంధించి ఈక్విటీలో పెట్టుబడి పెట్టడానికి లేదా అట్టి కంపెనీలకు లేదా అట్టి కార్యకలాపాలలో నిమగ్నమైన ఇతర వ్యక్తులకు ఋణాలు ఇవ్వడానికి.

ప్రాధికార సంస్థకు కేంద్ర ప్రభుత్వము ద్వారా అదనపు మూలధనము మరియు అనుదానములు.

23. కేంద్ర ప్రభుత్వము, ఈ విషయములో పార్లమెంటుచే చేయబడిన శాసనము ద్వారా తగు వినియోజనము చేసిన తరువాత--

(ఎ) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ, తన కృత్యములను నిర్వర్తించుటకు, లేక ఆ ప్రభుత్వము నిర్ధారించునట్టి నిబంధనలు మరియు షరతులపై వాటికి సంబంధించి ఏదేని ప్రయోజనము కొరకు ప్రాధికార సంస్థచే కోరబడునట్టి ఏదేని మూలధనమును ఏర్పాటు చేయవచ్చును;

(బి) ప్రాధికార సంస్థకు నిబంధనలు మరియు షరతులపై రుణములు లేక అనుదానముల రూపములో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించునట్టి ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ తన కృత్యములను సమర్ధవంతముగా నిర్వ ర్తించుటకు కేంద్ర ప్రభుత్వము అవసరమని తలచునట్టి పైకపు మొత్తములను చెల్లించవచ్చును.

ప్రాధికార సంస్థ యొక్క నిధి మరియు పెట్టుబడి.

24.(1) ప్రాధికార సంస్థకు సొంత నిధి ఉండవలెను మరియు ప్రాధికార సంస్థ యొక్క రాబడులన్నింటిని దానికి జమచేయవలెను; మరియు ప్రాధికార సంస్థ చేయవలసిన అన్ని చెల్లింపులు దాని నుండి చేయబడవలెను.

(2) ప్రాధికార సంస్థ, ఈ చట్టపు నిబంధనలకు లోబడి, ప్రాధికార సంస్థ యొక్క పరిపాలనా వ్యయములనన్నింటిని మరియు ఈ చట్టము ద్వారా ప్రాధికృతమైన లక్ష్యములు లేక ప్రయోజనములను భరించుటకు తాను సబబని తలచునట్టి పైకములను ఖర్చుచేయుటకు అధికారము కలిగివుండును మరియు అట్టి పైకములు ప్రాధికార సంస్థ యొక్క నిధి నుండి చేసే వ్యయముగా పరిగణించబడవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2)లో నిబంధించబడిన విధముగా వెంటనే వర్తింపజేయ జాలని ప్రాధికార సంస్థ జమలోవున్న డబ్బులన్నింటిని,-

(ఎ) భారత స్టేటు బ్యాంకులో గాని లేదా అట్టి ఏదేని అనుసూచిత బ్యాంకులోగాని లేదా బ్యాంకులలోగాని లేదా ఇతర సార్వజనిక ఆర్థిక సంస్థలలో గాని కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు నిర్దిష్టపరచునట్టి నిబంధనలకు లోబడి డిపాజిటు చేయవలెను మరియు;

(బి) కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రతిభూతులలో లేదా విహితపరచబడునట్టి రీతిలో పెట్టుబడి పెట్టవలెను.

1934లో 2వది

<u>విశదీకరణ:-</u> ఈ ఉప-పరిచ్ఛేదములో "అనుసూచిత బ్యాంకు" అను దానికి భారత రిజర్వు బ్యాంకు చట్టము, 1934 లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (ఇ)లో గల అర్థమే ఉండును.

మిగులు నిధుల కేటాయింపు.

25.(1) ప్రాధికార సంస్థ, ఆయా సమయములందు, తాను సబబని తలచునట్టి మొత్తములను ఏదేని విమానాశ్రయము, సివిల్ ఎన్‌క్లేవ్, హెలీపోర్టు లేక విమాన ప్రదేశము (ఎయిర్ స్ట్రిప్పు) వద్ద ప్రస్తుతమున్న సౌకర్యములను లేక సర్వీసులను విస్తరింపజేయుట కొరకుగాని లేదా కొత్త సౌకర్యములను లేక సర్వీసులను కల్పించుట కొరకు గాని లేక అచిర స్థాయి కారణము వలన ఆదాయములో ఏదేని తాత్కాలిక తగ్గింపులపై లేక వ్యయముపై పెరుగుదల భారము భరించుట కొరకుగాని, అగ్ని ప్రమాదము, తుఫాను, విమాన దుర్ఘటన లేక ఇతర ప్రమాదము వలన సంభవించు నష్టము లేక చెరుపును భర్తీ చేయు వ్యయమును భరించుట కొరకుగాని, ఈ చట్టము క్రింద తన కృత్యముల నిర్వ ర్తనలో ఏదేని కార్యము లేక లోపము వలన ఉత్పన్నమగు ఏదేని దాయిత్వమును నెరవేర్చుట కొరకు గాని రిజర్వు నిధిగా లేక నిధులుగా ప్రత్యేకించవచ్చును:

అయితే, ఒకటి లేక అంతకంటే ఎక్కువ నిర్దిష్ట ప్రయోజనముల కొరకు ప్రత్యేక నిధులను ఏర్పరచుటకు ప్రాధికార సంస్థకు గల హక్కుకు భంగము వాటిల్లకుండ సాధారణ నిధిని ఏర్పాటుచేయు అధికారమును కూడా ప్రాధికార సంస్థ కలిగివుండును:

అంతేకాక ప్రతియొక్క లేక ఏదేని నిర్దిష్ట మరియు సాధారణ నిధుల విషయములో వార్షికముగా ప్రత్యేకించిన పైకముల మరియు ఎప్పుడైనను అట్టి పైకముల మొత్తము మీద కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో ఆయా సమయములందు నిర్ణయించునట్టి పరిమితులకు మించి ఉండరాదు.

1956లోని 1వది.

(2) అట్టి రిజర్వు నిధికి లేక నిధుల కొరకు మరియు రాని మరియు సంశయాత్మక బాకీల కొరకు ఆస్తులలో తరుగుదలకు మరియు కంపెనీల చట్టము, 1956 క్రింద రిజిస్టరు చేయబడిన మరియు నిగమిత మొనర్చబడిన కంపెనీచే మామూలుగా ఏర్పాటు చేయబడిన అన్ని ఇతర విషయముల కొరకు ఏర్పాటు చేసిన పిమ్మట ప్రాధికార సంస్థ, తన వార్షిక నికర లాభముల మిగులును కేంద్ర ప్రభుత్వమునకు చెల్లించవలెను.

కార్యకలాపముల కార్యక్రమమును మరియు ఆర్థిక అంచనాలను సమర్పించుట.

26.(1) ప్రాధికార సంస్థ, ప్రతి ఆర్థిక సంవత్సరము ప్రారంభమునకు ముందు, రాబోవు ఆర్థిక సంవత్సరములో తన కార్యకలాపములను అదేవిధంగా వాటికి సంబంధించిన ఆర్థిక అంచనాను గురించిన కార్యక్రమ వివరణ నొకదానిని తయారుచేయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద తయారుచేయబడిన వివరణను ప్రతి ఆర్థిక సంవత్సరము ప్రారంభమునకు ముందు మూడు మాసములకు తక్కువ కాకుండా, కేంద్ర ప్రభుత్వ ఆమోదము నిమిత్తము సమర్పించవలెను.

(3) ప్రాధికార సంస్థ యొక్క వివరణ మరియు ఆర్థిక అంచనాలు, కేంద్ర ప్రభుత్వ ఆమోదముతో ప్రాధికార సంస్థచే పునరీక్షించబడవచ్చును.

అప్పు తీసుకొనుటకు ప్రాధికార సంస్థకు అధికారములు.

27.(1) ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింద తన కృత్యములనన్నింటిని లేక వేటినైనను నిర్వర్తించుటకు కేంద్ర ప్రభుత్వ సమ్మతితోగాని లేక కేంద్ర ప్రభుత్వము దానికి ఇచ్చు ఏదేని సాధారణ లేక ప్రత్యేక ప్రాధికారపు నిబంధనల ననుసరించిగాని బాండ్లు, డిబెంచర్లు లేక అట్టి ఇతర పత్రములు తాను సబబని భావించునట్లు జారీచేయుట ద్వారా ఏ మూలము నుండైనను డబ్బు అప్పుగా తీసుకొనవచ్చును.

(2) ప్రాధికార సంస్థచే ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అప్పు తీసికొనబడిన బాకీలకు సంబంధించి తిరిగి చెల్లించవలసిన అసలుకు మరియు దానిపై చెల్లించవలసిన వడ్డీకి, కేంద్ర ప్రభుత్వము తాను సబబని తలచునట్టి రీతిలో హామీ ఈయవచ్చును.

F-13

(3) కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు విధించునట్టి పరిమితులకు లోబడి, ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటకు అవసరమగు నట్టి మొత్తములను ఓవరుడ్రాఫ్టు ద్వారా గాని లేక ఇతర విధముగాగాని తాత్కాలికముగా అప్పు తీసుకొనవచ్చును.

లెక్కలు మరియు ఆడిటు.

28.(1) ప్రాధికార సంస్థ, సరియైన లెక్కలను మరియు ఇతర సంబంధిత రికార్డులను నిర్వహించవలెను. మరియు కేంద్ర ప్రభుత్వము భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుతో సంప్రదించి విహితపరచునట్టి ప్రరూపములో లాభ నష్టముల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టికతో సహా లెక్కల వార్షిక వివరణను తయారు చేయవలెను.

(2) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను వార్షికముగా ఆడిటు చేయవలెను, మరియు అట్టి ఆడిటుకు సంబంధించి భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు అయిన ఏదేని ఖర్చును ప్రాధికార సంస్థ చెల్లించ వలెను.

(3) ప్రాధికార సంస్థ యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు, మరియు ఆయనచే నియమింపబడిన ఎవరేని వ్యక్తి, ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సబంధించి కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు ఉండునట్టి హక్కులు మరియు విశేషాధికారములనే కలిగివుండును మరియు ప్రత్యేకించి పుస్తకములు, లెక్కలు, సంబంధిత ఓచర్లు, దస్తావేజులు మరియు కాగితములు దాఖలు చేయవలసినదిగా కోరుటకు మరియు ప్రాధికార సంస్థ యొక్క కార్యాలయములలో దేనినైనను తనిఖీ చేయుటకు హక్కు కలిగివుండును.

(4) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేక ఈ విషయములో ఆయనచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తిచే ధృవీకరించబడిన ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను, వాటిపై ఆడిటు నివేదికతోసహా కేంద్ర ప్రభుత్వమునకు పంపించవలెను మరియు దానిని ప్రభుత్వము పార్లమెంటు ఉభయ సభల సమక్షమునందుంచుటకు ఏర్పాటు చేయ వలెను.

## అధ్యాయము - Vఏ

## విమానాశ్రయ ఆవరణలలో అనధీకృత ఆక్రమణదారులు మొదలగువారిని తొలగించుట.

నిర్వచనములు.

28ఏ. ఈ అధ్యాయములో సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఎ) "విమానాశ్రయ ఆవరణలు" అనగా ఏవేని ఆవరణలు-

(i) విమానాశ్రయానికి సంబంధించినవి;

(ii) విమానాశ్రయ ప్రయోజనముల కొరకు లీజుకు తీసుకున్నవి;

1894లోని 1వది. (iii) భూమి అధ్యార్జన చట్టము, 1894 నిబంధనల క్రింద లేక తత్సమయమున అమలు నందున్న ఏదేని ఇతర సంబంధిత శాసనము క్రింద ప్రాధికారము కొరకు ఆర్జించినవి

అని అర్థము;

విశదీకరణ:- ఈ ఖండము నిమిత్తము సందేహములను తొలగించుట కొరకు "విమానాశ్రయము" అను పదములో ప్రైవేటు విమానాశ్రయము కూడా చేరి యుండునని ఇందుమూలముగా ప్రఖ్యానించడమైనది;

(బి) "తొలగింపు అధికారి" అనగా 28-బీ పరిచ్ఛేదము క్రింద అట్లు నియమించ బడిన ప్రాధికార సంస్థ యొక్క అధికారి అని అర్థము;

(సి) "ఆవరణలు" అనగా ఏదేని భూమి లేదా భవనము లేదా భవనములోని భాగము, మరియు ఇందులో-

(i) అట్టి భవనము లేదా భవనములోని భాగమునకు ఆనుకొనియున్న తోట, స్థలములు మరియు ఔట్ హౌసులు ఏవైనా ఉంటే; మరియు

(ii) అట్టి భవనమునకు లేదా భవనములోని భాగమునకు దాని యొక్క ఎక్కువ లాభదాయక అనుభవము కొరకు అమర్చిన ఏవేని ఫిట్టింగులు;

(డి) ఏదేని విమానాశ్రయ ఆవరణలకు సంబంధించి "అద్దె" అనగా ఆవరణల యొక్క అధీకృత ఆక్రమణ కొరకు అంతరావధులలో చెల్లించదగు ప్రతిఫలము మరియు ఇందులో-

(i) ఆవరణ ఆక్రమణకు సంబంధించి విద్యుచ్ఛక్తి, నీరు లేదా ఏదేని ఇతర సేవ కొరకు ఏదేని ప్రభారము; మరియు

(ii) ఏ పేరుతో పిలువబడినప్పటికీ ఆవరణకు సంబంధించి చెల్లించదగిన ఏదేని పన్ను;

(ఇ) "ట్రిబ్యునలు" అనగా 28-ఐ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన విమానాశ్రయ అపీలు ట్రిబ్యునలు అని అర్థము;

(ఎఫ్) ఏదేని విమానాశ్రయ ఆవరణకు సంబంధించి "అనధీకృత ఆక్రమణ" అనగా అట్లు ఆక్రమించుటకు ప్రాధికారము లేకుండా విమానాశ్రయ ఆవరణ యొక్క ఎవరేని వ్యక్తిచే చేయబడిన ఆక్రమణ అని అర్థము మరియు ఇందులో విమానాశ్రయ ఆవరణలోని ఎవరేని వ్యక్తి అట్లు ఆక్రమించుటకు అనుమతించిన ప్రాధికారము, (అది అనుదాన రూపములోగాని లేదా ఏదేని బదిలీ రూపములో గాని) ఈయబడిన గడువు ముగిసిన తరువాత లేదా నిర్ధారించ బడిన ఏదేని కారణము వలన ఆ వ్యక్తి తన ఆక్రమణను కొనసాగించుట కూడా ఇందులో చేరియుండును.

తొలగింపు అధికారుల నియామకము.

28-బీ. ప్రాధికారము వ్రాతమూలకమైన సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా ఈ అధ్యాయము ప్రయోజనముల నిమిత్తము తాను సబబని భావించునంత మంది అధికారులను తొలగింపు అధికారులుగా నియమించవచ్చును మరియు ఈ తొలగింపు అధికారులు ఈ అధ్యాయము ద్వారా లేదా క్రింద తమకు సంక్రమించిన అధికారములను వినియోగించుటకు మరియు విధింపబడిన విధులను నిర్వ ర్తించుటకు వారికి స్థానిక హద్దు లను లేదా విమానాశ్రయ ఆవరణల కేటగిరీలను నిర్ణయించవచ్చును.

తొలగింపు ఉత్తర్వుపై సంజాయిషీ నోటీసును జారీచేయుట.

28.సీ(1) తొలగింపు అధికారి, ఎవరేని వ్యక్తులు ఏదేని విమానాశ్రయ ఆవరణలను ప్రాధికారము లేకుండా ఆక్రమించి వున్నారని మరియు వారిని తొలగించవలసి వున్నదని అభిప్రాయపడినచో, ఆయన వారికి తొలగింపు ఉత్తర్వు ఎందుకు చేయరాదో సంజాయిషీని కోరుతూ సంబంధిత వ్యక్తులందరికి వ్రాతమూలకమైన నోటీసును ఇటు తరువాత నిబంధించబడిన రీతిలో జారీచేయవలెను.

(2) ఆ నోటీసులో -

(ఎ) తొలగింపు ఉత్తర్వును ఏ కారణములపై చేయాలని ప్రతిపాదించబడినదో ఆ కారణములను నిర్ధిష్టపరచవలెను;

(బి) సంబంధిత వ్యక్తులు అనగా విమానాశ్రయ ఆవరణలను ఆక్రమించి వున్న, ఆక్రమించు లేదా అందులో హితమును క్లెయిము చేయు వ్యక్తులందరు-

(i) ప్రతిపాదిత ఉత్తర్వుపై సంజాయిషీ ఏదైనా చెప్పుకొనదలచినచో అట్టి సంజాయిషీని ఆ నోటీసులో నిర్ధిష్టపరచబడినట్టి తేదీన లేదా అంతకు ముందు సమర్పించవలసినదిగా కోరవలెను మరియు అట్టి తేదీ ఆ నోటీసును జారీ చేసిన తేదీ నుండి ఏడు దినములకు ముందరిదై వుండరాదు, మరియు

(ii) తమ సంజాయిషీ సమర్పించుటకు ఉద్దేశించిన సాక్ష్యముతోపాటు ఆ నోటీసులో నిర్ధిష్టపరచబడిన తేదీన తొలగింపు అధికారి సమక్షమున హాజరు కావలసిందిగా మరియు ఆయన వ్యక్తిగత ఆకర్ణను వాంఛించినట్లయితే అట్లు ఆకర్ణించు కొనుటకు హాజరు కావలసిందిగా కోరవచ్చును.

(3) తొలగింపు అధికారి సదరు నోటీసును విమానాశ్రయ ఆవరణ యొక్క బయటి ద్వారముపై లేదా అందరికి కనిపించు ఏదో ఒక స్థలములో అతికించుట ద్వారా మరియు విహితపరచబడినట్టి ఇతర రీతిలో తామీలు చేయుట ద్వారా ఆ నోటీసు అందజేయబడునట్లు చూడవలెను అటుమీదట సదరు నోటీసు సంబంధిత వ్యక్తులకు తగువిధముగా ఇవ్వబడినట్లుగా భావించవలెను.

(4) తొలగింపు అధికారి, ఎవరేని వ్యక్తి యొక్క ఆక్రమణలో విమానాశ్రయ ఆవరణ వున్నదని తెలుసుకొనినప్పుడు లేదా నమ్మిటకు తగు కారణములున్నప్పుడు అతను ఉప-పరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలకు భంగము లేకుండా ఆ నోటీసు ప్రతిని అట్టి ప్రతి వ్యక్తికి తపాలా ద్వారా లేదా ఆ వ్యక్తికి బట్వాడా చేయుట ద్వారా లేదా యిచ్చుట ద్వారా లేదా విహితపరచబడినట్టి ఏదేని ఇతర రీతిని అనుసరించుట ద్వారా తామీలు చేయబడునట్లు చూడవలెను.

అనధీకృత ఆక్రమణదారు తొలగింపు.

28-డీ.(1) తొలగింపు అధికారి, ఎవరేని వ్యక్తిచే 28సీ పరిచ్ఛేదము క్రింద ఈయబడిన నోటీసును పురస్కరించుకొని ఇచ్చిన ఏదేని సంజాయిషీని పరిశీలించిన మీదట మరియు దానిని సమర్థించుచూ అతనిచే సమర్పించబడినట్టి సాక్ష్యాధారాలను పరిశీలించిన మీదట మరియు 28-సీ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (బి) యొక్క ఉప-ఖండము (ii) క్రింద ఈయబడిన వ్యక్తిగత ఆకర్ణన ఏదైనావున్నచో దానిని పరిశీలించిన మీదట ఆ వ్యక్తి విమానాశ్రయ ఆవరణను ప్రాధికారము లేకుండా స్వాధీనము చేసుకొని వున్నాడని సంతృప్తి చెందిన మీదట రికార్డు చేయబడినట్టి కారణములపై తొలగింపు ఉత్తర్వు చేయవచ్చును. ఆ ఉత్తర్వులో నిర్దిష్టపరచబడినట్టి తేదీన ఆ విమానాశ్రయ ఆవరణను స్వాధీనములో ఉంచుకొన్న వ్యక్తులు దానిని ఖాళీచేయవలసిందిగా ఆదేశించ వచ్చును. మరియు ఈ ఉత్తర్వు యొక్క ప్రతిని ఆ విమానాశ్రయ ఆవరణ యొక్క బయట ద్వారముపై గాని లేదా అందరికి కనిపించు ఏదో ఒక స్థలము వద్దగాని అతికించబడునట్లు ఆదేశించవలెను.

(2) ఎవరైన వ్యక్తి ఆ ఉత్తర్వులో నిర్దిష్టపరచబడినట్టి తేదీన లేదా ఆ తేదీకి ముందు లేదా ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఆ ఉత్తర్వు ప్రచురింపబడినట్టి తేదీ నుండి 15 రోజుల లోపల - వీటిలో ఏది ముందగునో అంతలోపల - ఎవరేని వ్యక్తి ఈ ఉత్తర్వును పాటించుటలో నిరాకరణ లేక వైఫల్యము చెందినట్లయితే, తొలగింపు అధికారి లేదా ఈ విషయములో తొలగింపు అధికారిచే ప్రాధికార మీయబడిన ఎవరేని ఇతర అధికారి అట్లు నిర్దిష్టపరచబడిన తేదీ తరువాత లేదా పైన పేర్కొనబడినట్టి గడువు ముగిసిన తరువాత వీటిలో ఏది ముందగునో అప్పటిలోపల ఆ వ్యక్తిని తొలగించి విమానాశ్రయ ఆవరణను స్వాధీనము చేసుకొనవచ్చును మరియు ఈ ప్రయోజనము నిమిత్తము అవసరమైనట్టి బలమును ఉపయోగించవచ్చును.

అనధీకృత ఆక్రమణదారులు విమానాశ్రయ ఆవరణలో వదిలిపెట్టి వెళ్లిన ఆస్తులను వ్యయనము చేయుట.

28-ఈ.(1) 28-డీ పరిచ్ఛేదము క్రింద ఏదేని విమానాశ్రయ ఆవరణ నుండి ఎవరేని వ్యక్తిని తొలగించబడినప్పుడు తొలగింపు అధికారి ఎవరి నుండి విమానాశ్రయ ఆవరణ స్వాధీనము చేసుకొనబడినదో ఆ వ్యక్తికి నోటీసు యిచ్చి అది ఆ స్థానిక ప్రాంతములో సర్క్యులేషన్ లో వున్న కనీసము ఒక వార్తా పత్రికలోనైనా ప్రచురించబడినప్పటి నుండి 10 రోజుల తరువాత అట్టి ఆవరణలో తీసుకోకుండా మిగిలిపోయి వున్న ఏదేని ఆస్తిని తొలగించ వచ్చును లేదా తొలగించునట్లు చూడవచ్చును లేదా పబ్లికు వేలము ద్వారా వ్యయనము చేయవచ్చును.

F-114

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని ఆస్తిని అమ్మినపుడు వాటి రాబడులలో నుండి అమ్మకపు ఖర్చులను మినహాయించిన తరువాత ఏదేని మొత్తము ఉన్నచో దానిని కేంద్ర ప్రభుత్వమునకు లేదా నిగమిత ప్రాధికారమునకు అద్దె లేక నష్టపరిహారము లేక ఖర్చుల విషయములో బకాయిలు, తొలగింపు అధికారి భావించినట్టి అర్హులైన వ్యక్తులు లేదా వ్యక్తులకు చెల్లించవలెను:

అయితే తొలగింపు అధికారి ఏ వ్యక్తికి లేక వ్యక్తులకు మిగతా మొత్తమును చెల్లించవలెనో ఆ వ్యక్తులను నిర్ణయించలేక పోయినపుడు లేదా అట్లు పంపకము చేయలేక పోయినపుడు ఆయన ఈ విషయమును ట్రిబ్యునలుకు నిర్దేశించవలెను. మరియు దానిపై ట్రిబ్యునలు చేసిన నిర్ణయము అంతిమమైనదై యుండును.

అనధీకృత నిర్మాణములు మొదలగునవి తొలగించుటకు అధికారము.

28ఎఫ్.(1) ఏ వ్యక్తిగాని ఏదేని విమానాశ్రయ ఆవరణలో లేదా వద్ద లేదా ముందు (ఏదేని బదిలీ విధానము లేక మంజూరు చేయుట ద్వారాగాని) విమానాశ్రయ ఆవరణను ఆక్రమించుటకు అనుమతించిన ప్రాధికారమునసరించి తప్ప,

(ఎ) ఏదేని భవనమును లేదా చర లేదా స్థిర కట్టడాలను లేదా స్థావరములను నిలబెట్టరాదు లేదా నిర్మాణము చేయరాదు లేదా స్థాపించరాదు.

(బి) ఏవేని సరకులను ప్రదర్శించరాదు లేదా వ్యాపింపచేయరాదు.

(సి) ఏవేని పశువులు లేక ఇతర జంతువులను తీసుకొని రాకూడదు లేదా ఉంచరాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను ఉల్లంఘిస్తూ ఏదేని విమానాశ్రయ ఆవరణలో నిర్మించిన లేదా ఉంచిన లేదా కట్టబడిన ఏదేని భవనము లేదా ఇతర కదల్చలేని కట్టడము లేదా స్థావరములను నెలకొల్పినపుడు తొలగింపు అధికారి అట్టి భవనము లేక ఇతర కట్టడము లేదా స్థావరమును ఏర్పాటు చేసిన వ్యక్తికి దానిని తొలగించవలసిందిగా లేక ఎందుకు తొలగించరాదో సంజాయిషీ చెప్పవలసిందిగా ఏడు రోజులకు తక్కువ కాకుండా ముప్పది రోజులకు మించనట్టి కాలావధిని ఆ నోటీసులో నిర్దిష్టపరచుచూ నోటీసును ఈయవచ్చును. అట్టి వ్యక్తి అట్లు సంజాయిషీ చెప్పుకొనలేక పోయినపుడు లేక నిరాకరించినపుడు లేదా విమానాశ్రయ ఆవరణ నుండి అట్టి భవనము, ఇతర కట్టడము లేదా స్థావరము తొలగించనపుడు లేదా చూపబడే కారణము తొలగింపు అధికారి అభిప్రాయములో తగినంతదిగా వుండనపుడు, ఆయన ఉత్తర్వు ద్వారా ఆ భవనము లేదా ఇతర కట్టడము లేదా స్థావరమును విమానాశ్రయ ఆవరణ నుండి తొలగించి లేదా తొలగించబడునట్లు చేసి, అట్లు తొలగించుటకైన వ్యయమును అట్టి వ్యక్తి నుండి భూమి శిస్తు బకాయిగా వసూలు చేయవలెను.

(3) ఎవరేని వ్యక్తిచే ఉప-పరిచ్ఛేదము (1)లోని నిబంధనలు ఉల్లంఘించబడి, విమానాశ్రయముల ఆవరణలో ఏదేని చలనము కలిగినట్టి నిర్మాణము లేక స్థావరమును నిర్మించబడినచో, ఉంచబడినచో లేక ఏర్పాటుచేయబడినచో లేక ఏవేని సరుకులు ప్రదర్శించబడినచో లేక వ్యాపింపబడినచో లేక ఏవేని పశువులు లేక ఇతర జంతువులను తీసుకువచ్చినచో లేక ఉంచినచో, ఉత్తర్వు ద్వారా తొలగింపు అధికారి ఎటువంటి నోటీసు లేకుండా అట్టి నిర్మాణము, స్థావరము, సరుకులు, పశువులు లేక ఇతర జంతువులను సందర్భానుసారము విమానాశ్రయపు ఆవరణ నుండి తొలగించవలెను మరియు అట్టి తొలగింపునకయ్యే ఖర్చును అట్టి వ్యక్తి నుండి భూమి శిస్తు బకాయి వలె వసూలు చేయవలెను.

విమానాశ్రయ ఆవరణకు సంబంధించి చెల్లించవలసిన అద్దె లేక నష్టపరిహారమునకు సంబంధించినఅధికారము.

28-జీ.(1) విమానాశ్రయ ఆవరణకు సంబంధించి ఎవరేని వ్యక్తి నుండి అద్దె చెల్లింపు బకాయిలు ఉన్నచో, తొలగింపు అధికారి ఉత్తరువు ద్వారా, ఉత్తరువులో పేర్కొనినట్టి సమయము లోపల మరియు అట్టి వాయిదాలలో చెల్లింపు చేయవలసినదిగా ఆ వ్యక్తిని కోరవచ్చును.

(2) ఎవరేని వ్యక్తి ఏదేని విమానాశ్రయపు ఆవరణలలో అనధీకృత ఆక్రమణదారునిగా ఉన్నప్పుడు, తొలగింపు అధకారి, విహితపరచబడినట్టి నష్టపరిహార నిర్ధారణ యొక్క సూత్రములననుసరించి అట్టి ఆవరణను ఆక్రమించినందుకు మరియు ఉపయోగించినందుకు నష్టపరిహారమును నిర్ధారించవలెను మరియు ఉత్తరువు ద్వారా, ఉత్తరువులో పేర్కొనినట్టి సమయములోపల మరియు అట్టి వాయిదాలలో చెల్లింపు చేయవలసినదిగా ఆ వ్యక్తిని కోర వచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) లేకఉప-పరిచ్ఛేదము (2)క్రింద ఉత్తరువు చేయునపుడు అద్దె బకాయిలను లేక సందర్భానుసారము నష్టపరిహారమును విహితపరచబడినట్టి సాధారణ వడ్డీతోపాటుగా చెల్లించవలసినదిగా తొలగింపు అధికారి ఆదేశించవచ్చును.

(4) అట్టి ఉత్తర్వును ఎందుకు చేయరాదో అనుదానిపై కారణములను మరియు దీనిపై ఏదేని అభ్యంతరములు ఉన్నచో నోటీసులో పేర్కొనబడిన విధంగా ఏడు దినములకు తక్కువకాకుండా అయితే ముప్పది దినములకు మించకుండా తెలియజేయవలసినదిగా కోరుచూ అతనికి వ్రాతపూర్వకమైన నోటీసును ఇచ్చిననే తప్ప, ఉప-పరిచ్ఛేదము (1) లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఒక వ్యక్తిపై ఎటువంటి ఉత్తరవును జారీచేయరాదు. మరియు దీనిని బలపరచు విధంగా అతనిచే సమర్పించబడు ఏదేని సాక్ష్యమును తొలగింపు అధికారి పరిశీలించవలెను.

తొలగింపు అధికారుల అధికారములు. 1908లోని 5వది.

28-హెచ్. ఈ అధ్యాయములో ఏదేని విచారణ జరుపు నిమిత్తము తొలగింపు అధికారి, ఈ క్రింది విషయములకు సంబంధించిన దావాల విచారణలో సివిల్ ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానములలో నిహితమై వున్నట్టి అవే అధికారములను కలిగియుండును, అవేవనగా:-

(ఎ) ఎవరేని వ్యక్తిని సమనుచేయుట, హాజరగునట్లు చూచుట మరియు అతనిని ప్రమాణపూర్వకముగా విచారించుట;

(బి) దస్తావేజులను వెల్లడించి మరియు సమర్పించవలసినదిగా కోరుట;

(సి) విహితపరచబడినట్టి ఏదేని ఇతర విషయములు.

ట్రిబ్యునల్ స్థాపన.

28-ఐ.(1) కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టముచే లేక దాని క్రింద ప్రదత్తము చేయబడిన అధికారితా పరిధి, అధికారములు మరియు ప్రాధికారమును వినియోగించుటకై విమానాశ్రయ అపీలు ట్రిబ్యునల్‌గా వ్యవహరించబడు ఒక ట్రిబ్యునల్‌ను స్థాపించవలెను.

(2) (ఇందు ఇటు తరువాత ఈ చట్టములో నిర్దేశించిన ట్రిబ్యునల్ యొక్క ఛైర్-పర్సన్‌గా పేర్కొనబడు) ట్రిబ్యునల్ ఒక ఛైర్-పర్సన్ తో కూడియుండును.

(3) ట్రిబ్యునల్ యొక్క ప్రధాన కార్యాలయము న్యూఢిల్లీలో ఉండవలెను:

అయితే, ట్రిబ్యునల్ తన వద్దనున్న అపీళ్లను వీలును బట్టి నిర్ణయించుటను పరిగణన లోనికి తీసుకొని ఆయా సమయములందు ట్రిబ్యునల్ యొక్క ఛైర్-పర్సన్‌చే నిర్ణయించబడి నట్టి ఇతర ప్రదేశములలో సమావేశములను నిర్వహించవచ్చును.

(4) భారతదేశ ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించిన మీదట కేంద్ర ప్రభుత్వముచే ట్రిబ్యునల్ యొక్క ఛైర్-పర్సన్ నియమింపబడును.

(5) ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశుని పదవిలో వున్న లేక వుండిన అర్హతను కలిగియున్ననే తప్ప, ఒక వ్యక్తి ట్రిబ్యునల్ యొక్క ఛైర్-పర్సన్ గా నియమింపబడుటకు అర్హుడైయుండడు.

(6) ఛైర్-పర్సన్, తాను పదవిని చేపట్టిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి వరకు లేదా ఆయనకు అరువది రెండు సంవత్సరముల వయస్సు వచ్చు వరకు దీనిలో ఏది ముందుగా అయితే అంతవరకు తన పదవిని నిర్వహించవలెను.

(7) ట్రిబ్యునల్ యొక్క ఛైర్-పర్సన్ కు చెల్లించవలసిన జీతములు మరియు భత్యములు, ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు విహితపరచబడినట్లుండవలెను:

అయితే, ఛైర్-పర్సన్ యొక్క జీతము మరియు భత్యములు గాని లేదా ఇతర సేవా నిబంధనలు మరియు షరతులుగాని అతని నియామకము జరిగిన తరువాత అతనికి అననుకూలత కలిగించునదిగా ఉండరాదు.

రాజీనామా మరియు తొలగింపు.

28-జే.(1) ట్రిబ్యునల్ యొక్క ఛైర్-పర్సన్, కేంద్ర ప్రభుత్వమునకు తన స్వదస్తూరీతో వ్రాతమూలకమైన నోటీసును ఇచ్చుట ద్వారా తన పదవికి రాజీనామా చేయవచ్చును:

అయితే, వెంటనే తన పదవిని పరిత్యజించుటకు కేంద్ర ప్రభుత్వము ద్వారా అనుమతించబడిననే తప్ప, అట్టి నోటీసు అందిన తేదీ నుండి మూడు మాసముల కాలావధి ముగియు వరకు లేదా అతని స్థానములో తగురీతిగా ఉత్తరాధికారిగా నియమించబడిన వ్యక్తి పదవిని చేపట్టు వరకు లేదా తన పదవీ కాలావధి ముగియునంత వరకు, వీటిలో ఏది ముందుగా వచ్చునో అంతవరకు ట్రిబ్యునల్ యొక్క ఛైర్-పర్సన్ తన పదవిలో కొనసాగవలెను.

(2) ఛైర్-పర్సన్ నిరూపించబడిన దుర్వర్తనకు పాల్పడినాడని లేక అసమర్థుడైనాడను కారణములను అట్టి ఛైర్-పర్సన్ కు తెలియజేసి, ఆ ఆరోపణలకు సంబంధించి విన్నవించుకొనుటకు అతనికి తగిన అవకాశమునిచ్చి, సర్వోన్నత న్యాయస్థానపు న్యాయాధీశుని ద్వారా విచారణ జరిపిన మీదట కేంద్ర ప్రభుత్వముచే ఉత్తరువు ఇవ్వబడిననే తప్ప ఛైర్-పర్సన్‌ను పదవి నుండి తొలగించరాదు.

(3) ట్రిబ్యునల్ ఛైర్-పర్సన్ యొక్క దుర్వర్తన లేక అసమర్థతపై దర్యాప్తుచేయు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వము నియమముల ద్వారా క్రమబద్ధీకరించవచ్చును.

ట్రిబ్యునల్ కు అపీలు చేయుట.

28-కే.(1) ఈ అధ్యాయము క్రింద తొలగింపు అధికారి యొక్క ఉత్తరువు ద్వారా వ్యథితుడైన ఎవరేని వ్యక్తి, అట్టి ఉత్తరువు యొక్క తేదీ నుండి పదిహేను దినముల లోపుగా విహితపరచబడినట్టి ప్రరూపములో ట్రిబ్యునలుకు అపీలును చేసుకొనవచ్చును:

అయితే, అట్టి అపీలును సకాలములో దాఖలు చేయుట నుండి అపీలుదారు తగినంత కారణముచే నివారించబడినాడని ట్రిబ్యునలు సంతృప్తి చెందినచో సదరు పదిహేను దినముల కాలావధి ముగిసిన తరువాత, అయితే పైన చెప్పిన తేదీ నుండి ముప్పది దినముల తరువాత కానట్టి తేదీ లోపుగా దాఖలైనట్టి అపీలును స్వీకరించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అపీలు అందిన మీదట, అపీలుదారు మరియు తొలగింపు అధికారికి వారు విన్నవించుకొనుటకు తగిన అవకాశము ఇచ్చిన తరువాత, ట్రిబ్యునలు తాను సబబని భావించునట్టి ఉత్తరువును జారీచేయవలెను.

(3) ట్రిబ్యునలు, అపీలు దాఖలు చేయబడిన తేదీ నుండి ముప్పది దినముల లోపుగా అపీలును పరిష్కరించవలెను:

F-15

అయితే, వ్రాతమూలకముగా నమోదు చేయు కారణముల వలన, అపీలును తదుపరి పదిహేను దినముల లోపుగా పరిష్కరించవచ్చును.

(4) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ట్రిబ్యునలు జారీచేసిన ఉత్తరువు సివిలు న్యాయ స్థానము యొక్క డిక్రీవలె అమలుపరచదగియుండును మరియు అట్టి ఉత్తరువు ఆ సివిలు న్యాయస్థానముచే జారీచేయబడినట్లుగా, ట్రిబ్యునలు దానిని వీలయినంత శీఘ్రముగా అమలుపరచుటకు, దాని ప్రతినొకదానిని అమలుపరచుటకై అధికారితా పరిధి కలిగిన సివిల్ న్యాయస్థానమునకు పంపవలెను.

(5) ఈ అధ్యాయము క్రింద ఏదేని విషయమునకు సంబంధించి ట్రిబ్యునలు ద్వారా ఏదేని అధికారితా పరిధి, అధికారములు మరియు ప్రాధికారము వినియోగింపబడు తేదీన మరియు అప్పటి నుండి (సంవిధానము యొక్క 136వ అనుచ్ఛేదము క్రింద సర్వోన్నత న్యాయస్థానము మరియు 226, 227వ అనుచ్ఛేదముల క్రింద ఉన్నత న్యాయస్థానములు తప్ప) అట్టి విషయమునకు సంబంధించి ఏ న్యాయస్థానమునకుగాని ఏదేని అధికారితా పరిధి, అధికారము మరియు ప్రాధికారము కలిగియుండుటకు లేక వినియోగించుటకు హక్కు కలిగియుండదు.

ట్రిబ్యునలు యొక్క ప్రక్రియ మరియు అధికారములు. 1908లోని 5వది.

28-ఎల్.(1) ట్రిబ్యునలు, సివిల్ ప్రక్రియా స్మృతి, 1908లో పొందుపరచబడిన ప్రక్రియకు బద్ధమైయుండదు, కానీ కేంద్ర ప్రభుత్వము ద్వారా చేయబడిన ఏవేని నియమములు మరియు ఈ చట్టము క్రింద ఇతర నిబంధనలకు లోబడి సహజసిద్ధ న్యాయ సూత్రాల ద్వారా మార్గదర్శకత్వం చేయబడుతుంది. ట్రిబ్యునలు పరిశీలనలు జరుపవలసిన సమయములు, స్థలములను మరియు వాటిని ప్రజాసమూహములో లేక ప్రైవేటుగా నిర్వహించవలెనా అను వాటిపై నిర్ణయించుటతో సహా తన స్వంత ప్రక్రియను రూపొందించు కొనుటకు మరియు నియంత్రించుటకు అధికారము కలిగియుండును.

(2) ట్రిబ్యునలు ఈ క్రింది విషయములకు సంబంధించిన దావాను విచారణ జరుపునపుడు ఈ అధ్యాయము క్రింద తన కృత్యములను నిర్వర్తించు ప్రయోజనమునకై సివిల్ ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిల్ న్యాయస్థానము నందు నిహితమైయున్నట్టి అవే అధికారములను కలిగియుండును, అవేవనగా:-

1908లోని 5వది.

(ఎ) ఎవరేని వ్యక్తిని సమను చేయుటకు, హాజరు పరచుటకు మరియు అతనిని ప్రమాణ పూర్వకముగా విచారించుటకు;

(బి) దస్తావేజులను వెల్లడించి మరియు సమర్పించవలసినదిగా కోరుటకు;

(సి) విహితపరచబడు ఏదేని ఇతర విషయము.

1974లోని 2వది. 1860లోని 45వది. (3) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క అధ్యాయము-XXVI మరియు 195వ పరిచ్ఛేదము యొక్క అన్ని ప్రయోజనముల నిమిత్తము ట్రిబ్యునలు సివిల్ న్యాయ స్థానముగాను మరియు ట్రిబ్యునలునందున్న ఏదేని ప్రొసీడింగు భారత శిక్షాస్మృతి యొక్క 196వ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము, 193 మరియు 228వ పరిచ్ఛేదముల యొక్క అర్థములో న్యాయిక ప్రొసీడింగులుగా భావింపబడును.

ఉత్తర్వులు అంతిమమై వుండుట. 28-ఎమ్. ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి, ఈ అధ్యాయము క్రింద ట్రిబ్యునలు లేక తొలగింపు అధికారిచే చేయబడిన ప్రతి ఉత్తరువు అంతిమమైనదై యుండును, మరియు ఏదేని దావా, దరఖాస్తు అమలు చేయుటలో లేక ఇతర ప్రొసీడింగులో అపేక్షించరాదు మరియు ఈ అధ్యాయము క్రింద లేక దానిచే ఒసగబడిన ఏదేని అధికారమును పురస్కరించుకొని తీసుకొనదలచిన లేక తీసుకొనిన ఏదేని చర్యకు సంబంధించి ఏదేని న్యాయస్థానము లేక ఇతర ప్రాధికారముచే వ్యాదేశము ఇవ్వబడరాదు.

ఈ అధ్యాయము క్రింద అపరాధములు. 28-ఎన్.(1) న్యాయవిరుద్ధముగా ఏదేని విమానాశ్రయ ఆవరణను ఆక్రమించిన వారెవరైనను ఆరు సంవత్సరములకు విస్తరించబడు కాలావధికి కారావాసముతోను మరియు జరిమానాతోను శిక్షింపబడదగియుండును.

(2) ఈ అధ్యాయము క్రింద ట్రిబ్యునలు లేక తొలగింపు అధికారి ఏదేని ఉత్తర్వును అమలుపరుచుట యందు విఫలమైన వారెవరైనను ఏడు సంవత్సరములకు విస్తరించబడు కాలావధికి కారావాసముతోను మరియు జరిమానాతోను శిక్షింపబడదగియుండును.

(3) ఈ అధ్యాయము క్రింద ఏదేని విమానాశ్రయ ఆవరణ నుండి తొలగింపబడిన ఎవరేని వ్యక్తి, ప్రాధికారము లేకుండా అట్టి ఆవరణను పునరాక్రమించినచో పది సంవత్సరములకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను మరియు జరిమానాతోను శిక్షింపబడదగియుండును.

(4) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఒక వ్యక్తిని దోషిగా నిర్ణయించునపుడు ఆ వ్యక్తిని తొలగించుటకు న్యాయస్థానము సంక్షిప్తముగా ఒక ఉత్తర్వును చేయవచ్చును మరియు అట్టి తొలిగింపు ఈ అధ్యాయము క్రింద తీసుకొనదగు ఏదేని అట్టి ఇతర చర్యకు భంగకరమైనదిగా ఉండరాదు.

కంపెనీలచే అపరాధములు. 28-ఓ.(1) ఈ అధ్యాయము క్రింద కంపెనీ ఏదేని అపరాధమును చేసినపుడు, ఆ అపరాధము జరిగిన సమయములో, కంపెనీ మరియు కంపెనీ యొక్క వ్యాపార నిర్వహణలో స్వయముగా అధికారములో ఉండి మరియు బాధ్యత కలిగియున్నట్టి ప్రతి వ్యక్తి ఆ అపరాధమునకు దోషిగా భావింపబడును మరియు వారిపై విచారణ జరుపబడి తదనుసారంగా శిక్షింపబడును:

అయితే, ఆ అపరాధము తనకు తెలియకుండా జరిగినదని లేదా అట్టి అపరాధము జరుగకుండా నివారించుటకు తగిన జాగ్రత్తలన్నియు తాను తీసుకొనియున్నానని అతను నిరూపించిన యెడల, ఈ ఉప-పరిచ్ఛేదము క్రిందనున్నదేదియు ఎవరేని అట్టి వ్యక్తిని ఈ అధ్యాయములో పేర్కొనబడిన ఏదేని శిక్షకు పాత్రుని చేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏమున్ననూ, ఈ అధ్యాయము క్రింద కంపెనీచే అపరాధము చేయబడినపుడు, ఆ అపరాధము కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితోనూ లేక తెలిసియుండీ ఉపేక్షించబడినందుననూ లేక ఆరోపించదగిన ఏదేని నిర్లక్ష్యము వలననూ జరిగినదని నిరూపించబడినచో, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధమునకు దోషిగా భావింపబడును మరియు వారిపై విచారణ జరుపబడి తదనుసారంగా శిక్షింపబడును.

<u>విశదీకరణ:-</u> ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా నిగమిత నికాయము అని అర్థము మరియు ఇందులో సంస్థ లేక ఇతర వ్యక్తుల అసోసియేషను చేరియుండును; మరియు

(బి) వ్యాపార సంస్థకు సంబంధించినంత వరకు "డైరెక్టరు" అనగా వ్యాపార సంస్థలోని భాగస్వామి అని అర్థము;

అపరాధముల సంజ్ఞేయము..

28-పీ. ప్రాధికార సంస్థ, తొలగింపు అధికారి లేక దానిచే అధీకృతుడైన ఎవరేని ఇతర అధికారిచే ఫిర్యాదు చేయబడిననే తప్ప, ఈ అధ్యాయము క్రింద ఏదేని అపరాధమును ఏ న్యాయస్థానమైనను విచారణకు సంజ్ఞేయము చేయరాదు మరియు మహానగర మేజిస్ట్రేటు లేక మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు కంటే దిగువ స్థాయిలోని ఏ న్యాయస్థానము ఈ అధ్యాయము క్రింద శిక్షింపదగిన ఏదేని అపరాధమును విచారణ చేయరాదు.

సమాచారమును పొందుటకు అధికారము.

28 క్యూ. ఏవేని విమానాశ్రయ ఆవరణలు ఎవరేని అనధికార వ్యక్తుల ఆక్రమణలో నున్నవని తొలగింపు అధికారి భావించుటకు తగిన కారణమున్నచో, అతను లేక ఈ విషయములో అతనిచే ప్రాధీకృతుడైన ఎవరేని ఇతర అధికారి, ఆ వ్యక్తులను లేక ఎవరేని ఇతర వ్యక్తులను లేక ఎవరేని ఇతర వ్యక్తిని ఆ విమానాశ్రయ ఆవరణలను ఆక్రమించి యున్న వ్యక్తి యొక్క పేరు మరియు ఇతర విషయములకు సంబంధించిన వివరములను తెలియజేయవలసినదిగా కోరవచ్చును మరియు అట్లు కోరబడిన ప్రతి వ్యక్తి తన స్వాధీనము లోనున్నదాని యొక్క సమాచారమును తెలియజేయుటకు బద్ధుడైయుండును.

అధికారులు మొదలగు వారు సహాయపడుట మరియు సహకరించుట.

28 ఆర్. ఈ అధ్యాయము క్రింద తొలగింపు అధికారి లేక ప్రాధికార సంస్థ యొక్క ఇతర అధికారులు వారి కృత్యములను నిర్వర్తించుటకై పోలీసు అధికారులు మరియు ఏదేని స్థానిక ప్రాధికారములతో సహా ప్రభుత్వాధికారులందరు వారికి సహకరించుట మరియు సహాయపడుట వారి కర్తవ్యమైయుండును.

## అధ్యాయము - VI
## వివిధ విషయములు

వార్షిక నివేదికలను సమర్పించుట.

29.(1) ప్రాధికార సంస్థ, ప్రతి ఆర్థిక సంవత్సరము ముగిసిన మీదట సాధ్యమైనంత వెంటనే, విహితపరచబడునట్టి ప్రరూపములో ఆ ఆర్థిక సంవత్సరములో తన కార్యకలాపాల వివరములను తెలుపుతూ నివేదిక నొకదానిని తయారుచేసి కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలెను, మరియు ఆ నివేదికలో, మరుసటి ఆర్థిక సంవత్సరములో ప్రాధికార సంస్థ చేపట్టదలచిన కార్యకలాపముల వివరములను గురించి కూడా తెలియజేయవలెను.

(2) ఆ నివేదిక సమర్పించబడిన తరువాత సాధ్యమైనంత వెంటనే కేంద్ర ప్రభుత్వము దానిని పార్లమెంటు ఉభయ సభల సమక్షమునందుంచు ఏర్పాటు చేయవలెను.

ప్రత్యాయోజనము.

30. ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింద (42వ పరిచ్ఛేదము క్రింది అధికారములు మినహా) తాను అవసరమని భావించునట్టి అధికారములను మరియు కృత్యములను, వ్రాతమూలకముగా సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, అందులో నిర్దిష్టపరచబడునట్టి ఏవేని షరతులు మరియు పరిమితులకు లోబడి ఛైర్-పర్సన్ కు లేక ఎవరేని ఇతర సభ్యునికి లేక ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని అధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

ప్రాధికార సంస్థ యొక్క ఉత్తరువులు మరియు ఇతర పత్రములను అధి ప్రమాణీకరించుట.

31. ప్రాధికార సంస్థ యొక్క అన్ని ఉత్తరువులు మరియు నిర్ణయములను ఛైర్-పర్సన్ యొక్క లేక ఈ విషయములో ప్రాధికార సంస్థ ప్రాధికారమిచ్చిన ఎవరేని ఇతర సభ్యుని యొక్క సంతకముతో అధిప్రమాణీకరించవలెను, మరియు ప్రాధికార సంస్థ నిష్పాదించిన అన్ని ఇతర పత్రములను, ఈ విషయమై ప్రాధికార సంస్థ ప్రాధికారమిచ్చిన అధికారి యొక్క సంతకముతో అధిప్రమాణీకరించవలెను.

ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఉద్యోగులు పబ్లికు సేవకులుగా ఉండుట.
1860లోని 45వది.

32. ఈ చట్టపు నిబంధనలు లేక దాని క్రింద చేయబడిన ఏదేని నియమము లేక వినియమము ననుసరించి, వ్యవహరించుచున్న లేక వ్యవహరించుచున్నట్లు తాత్పర్యమగు ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఉద్యోగులందరూ భారత శిక్షా స్మృతిలోని 21వ పరిచ్ఛేదము యొక్క అర్థములో పబ్లికు సేవకులుగా భావించబడవలెను.

సద్భావముతో తీసుకొన్న చర్యలకు రక్షణ.

33 ఈ చట్టము లేక దాని క్రింద చేయబడిన ఏదేని నియమము లేక వినియమ మునను సరించి సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను, లేక ప్రాధికార సంస్థకు చెందిన లేక దాని నియంత్రణ క్రింద ఉన్న ఏవేని విమానాశ్రయముల సివిలు ఎన్‌క్లేవుల (పౌర ప్రాంగణము), హెలిపోర్టులు, ఎయిర్ స్ట్రిప్పులు, విమానయాన సంసూచనల కేంద్రములు లేక ఇతర వస్తువులలో గల లోపముల పరిణామంగా ఏవేని

విమానము లేక వాహనము వలన జరిగిన ఏదేని నష్టమునకు, ప్రాధికార సంస్థ లేక ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని సభ్యుడు లేక ఎవరేని అధికారి లేక ఇతర ఉద్యోగి లేక ట్రిబ్యునల్ యొక్క ఛైర్-పర్సన్‌పై ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనబద్ధ చర్య ఉండదు.

నష్టపోయిన ఆస్తి యొక్క అభిరక్ష మరియు పరిష్కారము.

34. ఈ విషయములో ప్రాధికార సంస్థ చేయునట్టి వినియమములకు లోబడి ప్రాధికార సంస్థకు చెందిన లేక దాని సమగ్ర నియంత్రణ క్రింద గల ఏదేని ఆవరణలలో లేక ఏవేని అట్టి ఆవరణలపై ఏదేని విమానము సముచిత అభిరక్షలో లేనట్లుగా కనుగొన బడినపుడు ప్రాధికార సంస్థ అట్టి ఏ ఆస్తికైనను సురక్షత అభిరక్షను మరియు పునరుద్ధరణను సమకూర్చవలెను.

ఆదాయపు పన్నుకు సంబంధించిన నిబంధనలు.
1961లోని 43వది.
1961లోని 43వది.

35. ప్రాధికార సంస్థ, ఆదాయపు పన్ను చట్టము, 1961 లేక ఆదాయపు పన్నుకు లేక ఆదాయము, లాభములు లేక లబ్ధులపై ఏవేని ఇతర పన్నుకు సంబంధించి తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర శాసనము యొక్క ప్రయోజనముల కొరకు ఆదాయపు పన్ను చట్టము, 1961 యొక్క అర్థములో ఒక కంపెనీగా భావించబడి, దాని ఆదాయము, లాభములు లేక లబ్ధులపై తదనుసారంగా పన్ను చెల్లింపునకు పాత్రమైవుండ వలెను.

కొన్ని పనులు చేపట్టుటకు ప్రాధికార సంస్థ యొక్క అధికారము.

36. ప్రాధికార సంస్థ మరియు సంబంధిత వ్యక్తి మధ్య అంగీకార యోగ్యమైనట్టి నిబంధనలు మరియు షరతులపై ఎవరేని వ్యక్తి తరఫున ఏవేని పనులు లేక సేవలు లేక ఏవేని తరగతికి చెందిన పనులు లేక సేవలను ప్రాధికార సంస్థ చేపట్టవచ్చును.

ఆదేశములు జారీ చేయుటకు అధికారము.

37.(1) ప్రాధికార సంస్థ లేదా ఈ విషయములో తనచే ప్రత్యేకముగా ప్రాధికార మొసగబడిన ఎవరేని అధికారి ఆయా సమయములందు భారతదేశ భద్రత లేక విమానయాన భద్రతను కాపాడు హితముల దృష్ట్యా అట్లుచేయుట అవసరమని ఏదేని విషయములో ప్రాధికార సంస్థ లేదా అధికారి సంతృప్తి చెందిన సందర్భములో విమానముల నిర్వహణలో లేదా ఏదేని విమానాశ్రయములు, ఏదేని హెలిపోర్టు లేదా సివిల్ ఎన్‌క్లేవు (పౌర ప్రాంగణము) లను ఉపయోగించుటలో నిమగ్నమైన ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు ఆ చట్టము యొక్క 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండములు (ఎఫ్), (హెచ్), (ఐ), (జె), ([illegible]), (ఎమ్), (పి), (క్యూక్యూ) మరియు (ఆర్)లలో నిర్దిష్టపరచిన ఏవేని విషయములకు సంబంధించి విమానముల చట్టము, 1934 యొక్క నిబంధనలు మరియు దాని క్రింద చేయబడిన నియమాల కనుగుణంగా, ఉత్తరువు ద్వారా ఆదేశములను జారీ చేయవచ్చును.

1934లోని 22వది.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన ప్రతి ఆదేశము అట్టి ఆదేశము ఎవరికి జారీచేసినారో ఆ వ్యక్తి లేక వ్యక్తులు వాటిని పాటించవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద జారీచేసిన ఏదేని ఆదేశమును పాటించుటకు బుద్ధి పూర్వకంగా ఎవరేని వ్యక్తి విఫలుడైనచో ఆరు మాసముల వరకు వుండగల కాలావధికి కారావాసముతోనూ లేదా ఐదువేల రూపాయల వరకు వుండగల జరిమానాతోనూ లేదా రెండింటితోనూ శిక్షింపదగి వుండవలెను.

ఏదేని విమానాశ్రయము యొక్క నిర్వహణ నుండి ప్రాధికార సంస్థను తాత్కాలికముగా లేకుండా చేయుటకు కేంద్రప్రభుత్వము నకు అధికారము.

38.(1) ఏదేని విమానాశ్రయము పరిపాలన, నిర్వహణను లేక అదేవిధమైన ఇతర కృత్యములను లేక ఏదేని విమానాశ్రయము, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిలు ఎన్‌క్లేవు (సివిలు ప్రాంగణము) లేదా విమానయాన సంసూచనల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక ఏదేని విమానాశ్రయములు, హెలీపోర్టు, ఎయిర్‌స్ట్రిప్, సివిలు ఎన్‌క్లేవ్ లేక విమానయాన సంసూచనల కేంద్రముల శాఖ యొక్క నిర్వహణను ఏ సమయమునందైనను ప్రజాహితము దృష్ట్యా ఆ విధముగా చేయుట ఆవశ్యకము లేక ఉపయుక్తమని కేంద్ర ప్రభుత్వము భావించినచో, ఉత్తర్వులో నిర్దిష్టపరచబడునట్టి తేదీ నుండి మరియు అట్టి వ్యక్తికి అప్పగించవలసినదని ప్రాధికార సంస్థను ఉత్తరువు ద్వారా ఆదేశించవచ్చును. ప్రాధికార సంస్థ అట్టి ఆదేశమును పాటించవలసి వుండును:

అయితే ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేయుటకు ముందు ఈ విషయములో విన్నవించుకొనుటకు యుక్తమైన అవకాశమును ప్రాధికార సంస్థకు ఇవ్వవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నిర్దిష్టపరచిన ఎవరేని వ్యక్తికి (ఇటు తరువాత ఈ పరిచ్ఛేదములో ప్రాధికారము పొందిన వ్యక్తిగా పేర్కొనిన) ఏదేని విమానాశ్రయము హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిలు ప్రాంగణము (సివిల్ ఎన్‌క్లేవ్) లేక విమానయాన సంసూచనముల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దానియొక్క శాఖ యొక్క నిర్వహణను అప్పగించిన యెడల, ప్రాధికార సంస్థ, అట్టి విమానాశ్రయము హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిలు ప్రాంగణము (సివిలు ఎన్‌క్లేవ్) లేక విమానయాన సంసూచనముల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దానియొక్క శాఖకు సంబంధించి ఈ చట్టము క్రింది తన అధికారములన్నింటిని వినియోగించుట మరియు కృత్యములన్నింటిని నిర్వర్తించుటను విరమించవలెను. కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు, ప్రాధికారము పొందిన వ్యక్తికి ఇచ్చు అనుదేశములు ఏవైన ఉన్నచో, వాటిననుసరించి ప్రాధికారము పొందిన వ్యక్తి అట్టి అధికారములు వినియోగించవలెను మరియు అట్టి కృత్యములు నిర్వర్తించవలెను:

అయితే, కేంద్ర ప్రభుత్వ పూర్వమంజూరీతో తప్ప, ప్రాధికారము పొందిన వ్యక్తి కేంద్ర ప్రభుత్వము సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా నిర్దిష్టపరచునట్టి ఏ అధికారమును గాని వినియోగించరాదు లేక ఏ కృత్యమునుగాని నిర్వర్తించరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఉత్తరువు, రద్దు చేయబడిననే తప్ప, ప్రాధికారము పొందిన వ్యక్తికి విమానాశ్రయము, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిలు ప్రాంగణము లేక విమానయాన సంసూచనముల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దాని శాఖ యొక్క నిర్వహణను అప్పగించబడిన తేదీ నుండి ఆరు మాసముల కాలావధి వరకు అమలులో ఉండును:

అయితే, కేంద్ర ప్రభుత్వము అట్టి కాలావధిని, పదునెనిమిది మాసములకు మించని తదుపరి కాలావధి లేక కాలావధులకు పొడిగించవచ్చును.

(4) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఉత్తరువు అమలునందుండగా ఏ విమానాశ్రయము, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిల్ ప్రాంగణము లేక విమానయాన సంసూచనముల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక (దాని శాఖ యొక్క) నిర్వహణ ప్రాధికారము పొందిన వ్యక్తికి అప్పగించబడినదో దానికి సంబంధించి మరియు ప్రత్యేకించి విమానాశ్రయ, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిల్ ప్రాంగణము (సివిల్ ఎన్‌క్లేవ్) లేక విమానయాన సంసూచనముల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దానియొక్క శాఖ నిర్వహణ కొరకు ప్రాధికార సంస్థ నిధి నుండి ఎంత మొత్తమునైనను ప్రాధికారము పొందిన వ్యక్తికి అంతరణ చేయుటకు సంబంధించి, ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ యొక్క అధికారములను వినియోగించుటకు మరియు కృత్యములను నిర్వర్తించుటకు ప్రాధికారము పొందిన వ్యక్తికి వీలు కలిగించేందుకు అవసరమైనట్టి ఆదేశములను ఆయా సమయములందు కేంద్ర ప్రభుత్వము, ప్రాధికార సంస్థకు జారీ చేయుటకు సమర్థత కలిగివుండును. అట్టి ప్రతి ఆదేశమును ప్రాధికార సంస్థ పాటించవలెను.

(5) ఏదేని విమానాశ్రయము, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము), విమానయాన సంసూచనల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దాని యొక్క శాఖకు సంబంధించి, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఏదేని ఉత్తరువు అమలు సమాప్తమైనపుడు, ప్రాధికారము పొందిన వ్యక్తి, అట్టి విమానాశ్రయము, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము), విమానయాన సంసూచనముల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దాని యొక్క శాఖకు సంబంధించి ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ యొక్క అధికారములను వినియోగించుట మరియు దాని యొక్క కృత్యములను నిర్వర్తించుటను విరమించవలెను. మరియు ఈ చట్టము క్రింద నిబంధనలననుసరించి ప్రాధికార సంస్థ అట్టి అధికారములను వినియోగించుట మరియు కృత్యములను నిర్వర్తించుట కొనసాగించవలెను.

(6) విమానాశ్రయమునకు సంబంధించి ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఏదేని ఉత్తరువు అమలు సమాప్తమైనపుడు, ప్రాధికారము పొందిన వ్యక్తి, ఏదేని విమానాశ్రయము, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము) లేక విమానయాన సంసూచనల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దాని యొక్క శాఖ యొక్క నిర్వహణకు సంబంధించి అట్టి విమానాశ్రయము హెలీపోర్టు, ఎయిర్ స్ట్రిప్ (విమాన ప్రదేశము), సివిల్ ఎన్‌క్లేవ్ లేక విమానయాన సంసూచన కేంద్రం తన వద్ద మిగిలి ఉన్న ఏదేని ఆస్తిని (ఏదేని డబ్బు మొత్తము లేక ఇతర సంపత్తితో సహా) ప్రాధికార సంస్థకు అప్పగించవలెను.

(7) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఉత్తరువు అమలులో ఉన్న కాలావధిలో ఏదేని విమానాశ్రయము, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము) లేక విమానయాన సంసూచనల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దానియొక్క శాఖకు సంబంధించి ప్రాధికారము పొందిన వ్యక్తి శాసనబద్ధంగా చేసినదేదైనను లేక తీసుకున్న ఎట్టి చర్యయైనను ప్రాధికార సంస్థచే చేయబడినట్లుగా లేక తీసుకొనబడినట్లుగా భావించబడవలెను. మరియు ప్రాధికార సంస్థ అందుకు కట్టుబడి ఉండివలెను.

ప్రాధికార సంస్థను అధిక్రమించుటకు కేంద్ర ప్రభుత్వము నకు అధికారము.

39.(1) ఎప్పుడైనను కేంద్ర ప్రభుత్వము,--

(ఎ) తీవ్రమైన అత్యవసర పరిస్థితివల్ల ప్రాధికార సంస్థ ఈ చట్టపు నిబంధనల ద్వారా లేక వాటి క్రింద తనపై విధించబడిన కృత్యములను మరియు కర్తవ్యములను నిర్వర్తించలేకపోయినదని; లేక

(బి) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వము జారీచేసిన ఏదేని ఆదేశమును పాటించుటలో లేక ఈ చట్టపు నిబంధనల ద్వారా లేక వాటి క్రింద ప్రాధికార సంస్థపై విధించబడిన కృత్యములను మరియు కర్తవ్యములను నెరవేర్చుటలో నిరంతరముగా వ్యతిక్రమము చేసినదని మరియు అట్టి వ్యతిక్రమము ఫలితంగా ప్రాధికార సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితి లేక ఏదేని విమానాశ్రయము, హెలీపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము) విమానయాన సంసూచనల కేంద్రము లేక ఏదేని ఇతర ఏజెన్సీ లేక దాని యొక్క శాఖ యొక్క పరిపాలన క్షీణించినదని; లేక

(సి) అట్టి పరిస్థితులు ఏర్పడినందున ప్రజాహితము దృష్ట్యా అట్లు చేయవలసిన అవసరమున్నదని,

ఉద్దేశించినచో, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచబడునట్టి కాలావధిపాటు, ఆరుమాసములకు మించకుండా ప్రాధికార సంస్థను అధిక్రమించవచ్చును:

అయితే, ఖండము (బి)లో పేర్కొనిన కారణముల కొరకు, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద అధిసూచనను జారీచేయుటకు ముందు ప్రాధికార సంస్థ ఎందుకు అధిక్రమించరాదోనను కారణమును చూపుటకు యుక్తమైన అవకాశమును దానికీయవలెను మరియు ప్రాధికార సంస్థ యొక్క విశదీకరణలు మరియు ఆక్షేపణలు ఏవైన ఉన్నచో వాటిని పర్యాలోచించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థను అధిక్రమించుచూ అధిసూచన ప్రచురించబడిన మీదట,--

(ఎ) అధిక్రమించబడిన తేదీ నుండి సభ్యులందరూ అట్టి తమ పదవులను ఖాళీ చేయవలెను;

(బి) ఈ చట్టము యొక్క నిబంధనల ద్వారా లేక వాటి క్రింద ప్రాధికార సంస్థచే లేక దాని తరఫున వినియోగించబడు లేక నిర్వర్తించబడు అన్ని అధికారములు, కృత్యములు మరియు కర్తవ్యములను, ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రాధికార సంస్థ తిరిగి సంఘటితము చేయబడునంత వరకు కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి అట్టి వ్యక్తి లేక వ్యక్తులు వినియోగించవలెను మరియు నిర్వర్తించవలెను;

(సి) ప్రాధికార సంస్థ స్వామ్యము లేక నియంత్రణ కలిగియున్న ఆస్తి యావత్తూ ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రాధికార సంస్థ తిరిగి సంఘటితము చేయబడు వరకు కేంద్ర ప్రభుత్వము నందు నిహితము కావలెను;

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన అధిసూచనలో నిర్దిష్టపరచినట్టి అధిక్రమణ కాలావధి ముగిసిన పిమ్మట, కేంద్ర ప్రభుత్వము,--

(ఎ) తాము అవసరమని భావించు విధముగా, ఆరు మాసములకు మించనట్టి తదుపరి కాలావధిపాటు అధిక్రమణ కాలావధిని పొడిగించవచ్చును; లేక

(బి) క్రొత్త నియామకము ద్వారా ప్రాధికార సంస్థను తిరిగి సంఘటితము చేయవచ్చును మరియు అట్టి సందర్భములో ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎ) క్రింద తమ పదవులను ఖాళీచేసిన వ్యక్తులనెవరినైనను, నియామకమునకు నిరర్హులుగా భావించరాదు:

అయితే, కేంద్ర ప్రభుత్వము, అధిక్రమణ కాలావధి ముగియుటకు ముందు ఎప్పుడైనను ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఆదిలో నిర్దిష్టపరచినప్పటికినీ లేక ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద పొడిగించనప్పటికినీ ఈ ఉప-పరిచ్ఛేదపు ఖండము (బి) క్రింద చర్య తీసుకొన వచ్చును.

(4) కేంద్ర ప్రభుత్వము, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచనను జారీచేయవలెను. మరియు ఈ పరిచ్ఛేదము క్రింద తీసుకొనిన ఏదేని చర్య యొక్కయు అట్టి చర్య తీసుకొనుటకు దోహదపడిన పరిస్థితుల యొక్కయు పూర్తి నివేదికను అత్యంత శీఘ్రతరముగా పార్లమెంటు యొక్క ఉభయ సభలయందుంచవలెను.

ఆదేశములను జారీచేయుటకు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము.

40.(1) ఈ చట్టము యొక్క పై తెలిపిన నిబంధనలకు భంగము కలుగకుండా ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింద తన కృత్యములను మరియు కర్తవ్యములను నెరవేర్చుటలో కేంద్ర ప్రభుత్వము, ఆయా సమయములందు వ్రాతపూర్వకమైన విధాన నిర్ణయములకు సంబంధించిన ప్రశ్నలపై ఇచ్చునట్టి ఆదేశములకు కట్టుబడి ఉండవలెను.

అయితే, ప్రాధికార సంస్థకు, ఆచరణ యోగ్యమైనంత వరకు ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఏదేని ఆదేశము నిచ్చుటకు ముందు తన అభిప్రాయములను వ్యక్తపరచుకొనుటకు అవకాశము నీయవలెను.

(2) ఒక ప్రశ్న విధానపరమైనదా కాదా అను దానిపై కేంద్ర ప్రభుత్వము యొక్క నిర్ణయము అంతిమమైనదిగా ఉండవలెను.

(3) 12వ పరిచ్ఛేదము యొక్క (3)వ ఉప-పరిచ్ఛేదపు ఖండము (ఇ) క్రింద నిర్వర్తించవలసియున్న కృత్యముల విషయములో కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు ప్రాధికార సంస్థకు ఆదేశములను జారీచేయవచ్చును మరియు ప్రాధికార సంస్థల అట్టి ఆదేశములను పాటించుటకు బద్ధులై యుండవలెను.

నియమములు చేయుటకు అధికారము.

41.(1) కేంద్ర ప్రభుత్వము ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండాను,--

(ఎ) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి) యొక్క వినాయింపు క్రింద ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని అంశకాలిక సభ్యుని నియామకమును సమాప్తిచేయుటకు ముందు కేంద్ర ప్రభుత్వముచే ఈయవలసిన నోటీసు కాలావధి కొరకు;

(బి) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రాధికార సంస్థ సభ్యుల సేవా షరతులు కొరకు;

(సి) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఎవరేని సభ్యుడు తన పదవికి రాజీనామా చేయుటకు ముందు ఈయవలసిన నోటీసు కాలావధి కొరకు;

(డి) ప్రాధికార సంస్థచే అధికారులు మరియు ఇతర ఉద్యోగుల నియామకమునకు సంబంధించిన నిబంధనలకు లోబడి 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని వినాయింపు క్రింద కేంద్ర ప్రభుత్వము యొక్క ఆమోదము పొందిన తరువాత నియమింపబడు అధికారుల శ్రేణి కొరకు;

(ఇ) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)క్రింద ప్రాధికార సంస్థ నిర్వహించు విమానాశ్రయముల, సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణముల) మరియు విమానయాన సంసూచనల కేంద్రముల నిర్వహణకు సంబంధించిన నిబంధనల కొరకు;

(ఇఇ) 22-ఏ పరిచ్ఛేదము క్రింద ప్రధాన విమానాశ్రయములు తప్ప, విమానాశ్రయములకు సంబంధించి అభివృద్ధి ఫీజు రేటు మరియు దానిని క్రమబద్ధీకరించు మరియు వినియోగించు రీతి కొరకు;

(ఎఫ్) 24వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (బి) క్రింద ప్రాధికార సంస్థ తన నిధులను పెట్టుబడి పెట్టవలసిన రీతి కొరకు;

(జి) 28వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థచే లెక్కల వార్షిక వివరణను తయారుచేయవలసిన ప్రరూపము కొరకు;

(జిi) 28-సీ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద నోటీసును తామీలు చేయుటకైన ఇతర రీతి;

(జిii) 28-సీ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద నోటీసును తామీలు చేయుటకైన ఇతర రీతి;

(జిiii) 28-జీ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నష్టపరిహారముల నిర్ధారణ యొక్క సూత్రములు;

(జిiv) 28-జీ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద సాధారణ వడ్డీ రేటు;

(జిv) 28-హెచ్ పరిచ్ఛేదపు ఖండము (సి) క్రింద ఏదేని ఇతర విషయము;

(జిvi) 28-ఐ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (7) క్రింద ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సనుకు, చెల్లించదగు జీత, భత్యములు, ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు;

(జివి) 28-జే పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ట్రిబ్యునలు ఛైర్-పర్సను యొక్క దుర్వ్ర్తన లేక అసమర్ధతను దర్యాప్తు చేయుటకైన ప్రక్రియ;

(జివిii) 28-కే పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అపీలు యొక్క ప్రరూపము;

(జిix) 28-ఎల్ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (సి) క్రింద ఏదేని ఇతర విషయము;

(హెచ్) 29వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కేంద్ర ప్రభుత్వమునకు ప్రాధికార సంస్థచే తయారు చేయబడు మరియు దాఖలు చేయబడవలసిన కార్యకలాపములకు సంబంధించిన లెక్కను ఇవ్వవలసిన ప్రరూపము కొరకు; మరియు

(ఐ) విహితపరచబడవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయముల కొరకు;

అట్టి నియమములు చేయవచ్చును.

వినియమములు చేయుటకు అధికారము.

42.(1) ప్రాధికార సంస్థ ఈచట్టపు నిబంధనలను అమలుపరచు నిమిత్తము నిబంధన అవసరమగు లేక ఉపయుక్తమగు విషయములన్నింటి కొరకు నిబంధించుటకు, ఈ చట్టము నకును మరియు క్రింద చేసిన నియమములకును అసంగతముగా ఉండని వినియమము లను చేయవచ్చును.

(2) పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండ,--

(ఎ) ప్రాధికార సంస్థ యొక్క సమావేశముల సమయములు మరియు స్థలములు, మరియు 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కోరముతోసహా అట్టి సమావేశములలో జరుపు కార్యకలాప నిర్వహణకు అనుసరించదగు ప్రక్రియ కొరకు;

(బి) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదపు (2) క్రింద ప్రాధికార సంస్థచే ఏయమించ బడినట్టి అధికారుల మరియు ఇతర ఉద్యోగుల సేవా షరతులు మరియు ప్రతిమూల్యము కొరకు;

(సి) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదపు (3)లోని ఖండము (ఇ) క్రింద ప్రాధికార సంస్థచే నియమించబడినట్టి అధికారుల మరియు ఇతర ఉద్యోగులకు నివాస వసతిని నిర్మించుట కొరకు;

F-18

(డి) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదపు (3)లోని ఖండము (జి) క్రింద ప్రాధికార సంస్థ నెలకొల్పిన ఏదేని గిడ్డంగిలో సరుకులను నిల్వచేయుట లేక ప్రాసెసింగు చేయుటకు మరియు అట్టి నిల్వ లేక ప్రాసెసింగుకు ఫీజును ప్రభారము చేయుట కొరకు;

(ఇ) 21వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థ యొక్క సామాన్య ముద్రతో సీలు చేయవలసిన కాంట్రాక్టులు లేక కాంట్రాక్టుల తరగతి మరియు ప్రాధికార సంస్థచే చేయబడు కాంట్రాక్టు ప్రరూపము మరియు రీతి కొరకు;

(ఎఫ్) 34వ పరిచ్ఛేదము క్రింద నష్టపోయిన ఆస్తికి అభిరక్ష మరియు పునరుద్ధరణ మరియు నష్టపోయిన ఆస్తిని, అది పొందుటకు హక్కు కలిగిన వ్యక్తికి పునరుద్ధరణ చేయవలసిన షరతులు మరియు నిబంధనల కొరకు;

(జి) అట్టి ఆస్తి పునరుద్ధరణ చేయబడని సందర్భములలో నష్టపోయిన ఏదేని ఆస్తిని వ్యయనము కొరకు;

(హెచ్) విమానము, వాహనములు మరియు విమానాశ్రయమును లేక సివిలు ప్రాంగణమును ఉపయోగించు వ్యక్తులకు భద్రతను కలిగించుట కొరకు మరియు విమానాశ్రయములో లేక సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము)లో విమానమును ఉపయోగించు మరియు నడుపునపుడు ప్రజలకు ఉత్పన్నమయ్యే ప్రమాదమును నివారించుట కొరకు;

(ఐ) విమానాశ్రయము లేక సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము) లోపల దాని మామూలు కృత్యములకు అడ్డంకులు రాకుండా నివారించుట కొరకు;

(జె) ప్రాధికార సంస్థ నిర్దిష్టపరచిన స్థలములలో తప్ప విమానాశ్రయము లేక సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము) లోపల ఏదేని ప్రయాణీకులను తీసుకొనుపోవు వాహనము నిలుపుట లేక వేచియుండుటను నిషేధించుట కొరకు;

(కె) విమానాశ్రయము లేక సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము) యొక్క ఏ భాగములోనికైనను ప్రవేశమును నిషేధించుట లేక నిరోధించుట కొరకు;

(ఎల్) విమానాశ్రయము లేక సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము) లోపల శాంతిని పరిరక్షించుటకు మరియు అందలి ఆస్తికి చెరుపు కలుగకుండా నివారించుట కొరకు;

(ఎమ్) విమానాశ్రయము లేక సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణము) లోపల ప్రకటనలను క్రమబద్ధము చేయుట లేక నిరోధించుట కొరకు;

(ఎన్) విమానాశ్రయము లేక సివిల్ ఎన్‌క్లేవ్ (సివిలు ప్రాంగణను) లేక విమానాశ్రయపు లేక సివిలు ప్రాంగణపు ఏదేని ప్రత్యేక భాగమును విడిచివెళ్లవలసినదని ప్రాధికార సంస్థచే ఈ విషయములో నియమించబడిన అధికారి ఆదేశించినచో, ఏ వ్యక్తినైనను అట్లు కోరుట కొరకు; మరియు

(ఒ) సాధారణంగా, విమానాశ్రయమును లేక సివిలు ప్రాంగణమును సమర్ధవంతం గాను మరియు సక్రమంగాను నిర్వహించుట కొరకు;

అట్టి వినియములను చేయవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండములు (హెచ్) నుండి (ఒ) వరకు (రెండింటిని కలుపుకొని) వేటి క్రిందనైనను చేయబడిన ఏ వినియమమునైనను ఉల్లంఘించినచో, అయిదువందల రూపాయల దాక వుండగల జరిమానాతోను, అట్టి ఉల్లంఘన కొనసాగుచుండిన సందర్భములో అట్టి మొదటి ఉల్లంఘనకు దోషస్థాపన చేయబడిన మీదట అట్టి ఉల్లంఘన కొనసాగిన ప్రతి దినమునకు ఇరువది రూపాయల అదనపు జరిమానాతోను శిక్షింపబడదగి ఉండవలెను.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థచే చేయబడిన ఏ వినియమమైనను అది కేంద్ర ప్రభుత్వముచే ఆమోదించబడి అధికారిక రాజపత్రములో ప్రచురించబడిననే తప్ప ఎట్టి ప్రభావమును కలిగియుండదు.

(5) ఈ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడు మొదటి వినియమములు అవి అధికారిక రాజపత్రములో ప్రచురించబడినప్పటి నుండి అమలోనికి వచ్చును.

(6) ఉప-పరిచ్ఛేదము (5) క్రింద చేయబడిన మొదటి వినియమములు, ప్రాధికార సంస్థ వినియమములు తయారుచేసి మరియు అవి అధికారిక రాజపత్రములో ప్రచురించబడునంత వరకు అమలులోనుండును.

నియమములు మరియు వినియమములు పార్లమెంటు ముందు ఉంచుట.

43. ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమము మరియు వినియమమును అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగా పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని యొక్క ప్రతియొక్క సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములో గాని లేక వెనువెంటనే వచ్చు రెండు లేక అంతకంటె ఎక్కువ అనుక్రమ అధివేశనములలో గాని చేరి ఉండవచ్చును. అది అట్లు ఉంచబడిన అధివేశనముగాని దాని అవ్యవహితానంతర

అధివేశనముగాని ముగియుటకు పూర్వము ఆ నియమము లేదా వినియమములో సందర్భానుసారమగా ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము లేదా వినియమము సందర్భానుసారముగా చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో అటు పిమ్మట ఆ నియమము లేదా వినియమము అట్లు మార్పుచేయబడిన రూపములో ప్రభావము కలిగివుండును, లేక సందర్భానుసారముగ, ప్రభావరహితమైవుండును; అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము లేక వినియమము క్రింద చేయబడిన దేనియొక్క శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

చిక్కులను తొలగించుటకు అధికారము.

44.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినపుడు, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా ప్రచురించుటచే ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగాలేనట్టి మరియు అట్టి చిక్కును తొలగించుటకు ఆవశ్యకము మరియు ఉపయుక్తము అగునట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైనప్పటి నుండి ఒక సంవత్సరము ముగిసిన మీదట అట్టి ఏ ఉత్తరువునుగాని చేయరాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువును అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగా పార్లమెంటు అధివేశనములో ఉన్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని యొక్క ప్రతియొక సదనము సమక్షమున ఉంచ వలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములోగాని లేక వెనువెంటనే వచ్చు రెండు లేక అంతకంటె ఎక్కువ అనుక్రమ అధివేశనములలోగాని చేరి ఉండవచ్చును అది అట్లు ఉంచబడిన అధివేశనముగాని దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియుటకు పూర్వము ఆ ఉత్తరువులో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ ఉత్తరువు చేయబడరాదని ఉభయసదనములు అంగీకరించినచో అటు పిమ్మట ఆ ఉత్తరువు అట్లు మార్పు చేయబడిన రూపములో ప్రభావము కలిగివుండును, లేక సందర్భా-నుసారముగ, ప్రభావరహితమైవుండును; అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ ఉత్తరువు క్రింద చేయబడిన దేనియొక్క శాసననమాన్యతమైనను భంగము కలిగించదు.

1934లోని 22వ చట్టమునకు సవరణ.

45. రద్దు మరియు సవరణ చట్టము, 2001 (2001లోని 30వది యొక్క ఉప-పరిచ్ఛేదము (2) మరియు అనుసూచి-I ద్వారా రద్దు చేయబడినది.

రద్దు మరియు వ్యావృత్తులు. 1971లోని 43వది 1985లోని 64వది.

46.(1) నియత దినమున మరియు ఆ తేదీ నుండి:

(i) అంతర్జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1971 మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధికార చట్టము, 1985 రద్దు చేయబడినవి.

(ii) పైన పేర్కొనబడిన చట్టముల క్రింద సంఘటితము చేయబడిన అంతర్జాతీయ విమానాశ్రయముల మరియు జాతీయ విమానాశ్రయముల ప్రాధికార సంస్థలు రద్దు చేయబడినవి.

(2) అట్టి రద్దుతో నిమిత్తము లేకుండా ఈ చట్టము యొక్క నిబంధనలకు అసంగతము కానంత వరకు అట్లు రద్దు చేయబడిన పై చట్టముల క్రింద తీసుకొనిన లేక తీసుకొనుటకు ఉద్దేశించిన లేక చేసినట్లు తాత్పర్యితమగు ఏదేని చర్య ఈ చట్టము యొక్క సంబంధిత నిబంధనల క్రింద చేసినట్లుగా లేక తీసుకొన్నట్లుగా భావించవలెను.

F-19